



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 259 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 26 మే 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 259 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 26 MAY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ‘మత్తోడు ఇంతకింతా అనుభవిస్తాడు’..

### జీజీహెచ్ సూపరింటెండెంట్‌పై పేర్నినాని అనుచిత వ్యాఖ్యలు

- వల్లభనేని వంశీ వైద్య పరీక్షల సందర్భంగా ఆసుపత్రి వద్ద అనుచరులతో నాని వీరంగం
- సూపరింటెండెంట్‌ను ‘మత్తోడు’, ‘చెంచా’ అంటూ తీవ్ర పదజాలంతో దూషణ
- పేర్ని వ్యాఖ్యలను ఖండించిన మంత్రి సత్యకుమార్, క్షమాపణకు డిమాండ్
- చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వ వైద్యుల సంఘం హెచ్చరిక



పెన్ పవర్ డెస్క్:విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పేర్ని నాని, ఆయన అనుచరులు ఆసుపత్రి వద్ద గందరగోళం సృష్టించారు.

వివరాలు 2లో..

## ఆ నలుగురిలో నేను లేను.. ఆ నలుగురితో నాకు సంబంధం లేదు

- టాలీవుడ్ పెద్దలపై పవన్ కల్యాణ్ ఉగ్రరూపం... అల్లు అరవింద్ ఏమన్నారంటే...!
- సినీ ఇండస్ట్రీపై పవన్ వ్యాఖ్యలు
- ఏడాదైనా సీఎంను చిత్ర ప్రముఖులు కలవలేదని అసంతృప్తి
- ఆ నలుగురిలో తాను లేనన్న అల్లు అరవింద్
- ఆ నలుగురు ఇప్పుడు 10 మంది అయ్యారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా తెలుగు సినిమా పెద్దలు కనీసం మర్యాదకైనా సీఎం చంద్రబాబును కలవలేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం తెలిసిందే. గత ప్రభుత్వం నుంచి వేధింపులకు గురైన సినీ రంగాన్ని తమ కూటమి ప్రభుత్వం ఏవిధంగా ఆదుకుందో మర్చిపోయారా అంటూ మండిపడ్డారు. సినీ పరిశ్రమ నుంచి ఇలాంటి రిటర్న్ గిఫ్ట్ కు తాము కూడా తగిన రీతిలోనే స్పందిస్తామని పవన్ ఘాటుగా హెచ్చరించారు. తాను కూడా సినీ పరిశ్రమ నుంచి వచ్చిన వ్యక్తే

వివరాలు 2లో..

## కుప్పంలో సీఎం చంద్రబాబు

# గృహప్రవేశం

- కుప్పంలో కొత్తింటి కల సాకారం.. చంద్రబాబు దంపతుల గృహప్రవేశం.. లోకేశ్ భావోద్వేగం..
- శాంతిపురం మండలం శివపురంలో కొత్త ఇంటి నిర్మాణం
- పాల్గొన్న భార్య భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి
- కుప్పం ప్రజల సమక్షంలో వేడుక జరిగిందన్న లోకేశ్
- మీ ఆశీస్సులే మాకు దీవెనలన్న భువనేశ్వరి







పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు కుప్పం నియోజకవర్గంలో నూతనంగా నిర్మించుకున్న గృహంలోకి అడుగుపెట్టారు. శాంతిపురం మండలం శివపురం వద్ద నిర్మించిన ఈ కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలో చంద్రబాబు నాయుడు, ఆయన భార్య భువనేశ్వరి పాల్గొన్నారు. వారి వెంట రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన భార్య బ్రాహ్మణి కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు దంపతులు కొత్త ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గృహప్రవేశం చేశారు. ఈ ఆనందకరమైన క్షణాలకు సంబంధించిన ఫొటోలను మంత్రి లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా పంచుకున్నారు. కుప్పం ప్రజలతో తమ కుటుంబానికి ఉన్న మూడున్నర దశాబ్దాల అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తుచేసుకున్నారు.ఈ మేరకు ఆయన తన ‘ఎక్స్’ ఖాతాలో ఒక భావోద్వేగ సందేశాన్ని పోస్ట్ చేశారు. “36 ఏళ్లుగా మా కుటుంబానికి అండగా నిలుస్తూ, ప్రతి అడుగులో తోడుగా ఉన్న కుప్పం ప్రజల సమక్షంలో నేడు మా సొంతింటి గృహప్రవేశం జరిగింది. మీరు చూపించే ప్రేమ, ఆత్మీయత మరువలేని అనుభూతిగా మిగిలిపోతాయి. ఇది మా కుటుంబ పండగ కాదు, మనందరి పండగ. మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ మాకు దీవెనగా నిలుస్తాయి” అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఇల్లు నిర్మించుకోవడం పట్ల స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు,

వివరాలు 2లో..

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్



పెన్ పవర్ డెస్క్: క్వార్ట్జ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం తదితరాలపై పొదలకూరు పోలీసు స్టేషన్‌లో ఆయనపై ఫిబ్రవరిలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా పరారీలో ఉన్న కాకాణిని కేరళలో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఉదయం నెల్లూరు

వివరాలు 2లో..


## కరోనాతో 21 ఏళ్ళ యువకుడు మృతి.. థానేలో విజృంభిస్తున్న వైరస్..



పెన్ పవర్ డెస్క్:దేశవ్యాప్తంగా కరోనా వేగంగా వ్యాపిస్తోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో కరోనా తో పలువురు మృతి చెందగా... తాజాగా మహారాష్ట్రలోని థానేలో మరో కరోనా మరణం నమోదయ్యింది. థానేలోని ఛత్రపతి శివాజీ మహారాజ్

వివరాలు 2లో..

## విచిత్ర వాతావరణం: రోహిణి కార్తెలో భారీ వర్షాలు...!



పెన్ పవర్ డెస్క్:రోహిణికార్తెలో ఎండలు రోళ్లు పగి లేలా ఉంటా యని నానుడి . సూ ర్యభగవానుడు రోహిణి నక్షత్రంలో ఉన్న సమయంలో రోజు రోజుకు వేడి పెరుగుతుంది. ఈ కాలంలో ఎండలకు రోళ్లు, రోకళ్లు పగులుతా యని పెద్దలు చెప్పిన విషయం

వివరాలు 2లో..

## నా కొడుకునే కిడ్నాప్ చేయబోయారు.. పాక్ ఐఎస్ఐపై గులాం నబీ ఫైర్

- పాక్ సైన్యం, ఐఎస్ఐ, రాజకీయ నాయకులపై గులాం నబీ ఆజాద్ తీవ్ర ఆరోపణలు
- కశ్మీర్‌లో ఉగ్రవాదానికి పాకిస్థానే నిధులు, శిక్షణ ఇస్తోందని వెల్లడి
- పాక్ సైన్యం తమ ప్రాబల్యం, డబ్బు కోసమే ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని వ్యాఖ్య
- తన కుమారుడిని ఐఎస్ఐ కిడ్నాప్ చేయబోయిందని గుర్తు చేసుకున్న ఆజాద్
- ఉగ్రవాద శిబిరాలను పాక్ తక్షణమే మూసివేయాలని డిమాండ్
- అంతర్జాతీయ సాయాన్ని కూడా ఉగ్రవాదానికే పాక్ మళ్లిస్తోందని విమర్శ



పెన్ పవర్ డెస్క్: జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్య మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత గులాం నబీ ఆజాద్ పాకిస్థాన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బహ్రెయిన్‌లో జరిగిన అఖిలపక్ష ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కశ్మీర్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ సైన్యం, అక్కడి గూఢచార సంస్థ ఐఎస్ఐ, పాకిస్థాన్ రాజకీయ నాయకులే పూర్తి బాధ్యత వహించాలని సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ ఈ శక్తుల చేతిలో కీలుబొమ్మగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

వివరాలు 2లో..

## లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన నిర్ణయం... పెద్ద కొడుకు తేజ్ ప్రతాప్ పై ఆరేళ్ల బహిష్కరణ వేటు

- పెద్ద కొడుకు ప్రవర్తనపై లాలూ ఆగ్రహం
- తేజ్ ప్రతాప్‌కు పార్టీ నుంచి, ఫ్యామిలీ నుంచి ఉద్వాసన
- కుటుంబ విలువలే ముఖ్యమని ఉద్ఘాటన

పెన్ పవర్ డెస్క్:బీహార్ రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసు కుంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, బాధ్యతా రహిత ప్రవర్తన, కుటుంబ విలువలకు విరుద్ధంగా నడుచుకుంటున్నారన్న కారణాలతో తేజ్ ప్రతాప్‌ను పార్టీ నుంచి, అలాగే యాదవ్ కుటుంబం నుంచి ఆరేళ్ల పాటు బహిష్కరిస్తున్నట్లు

వివరాలు 2లో..



## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి



పెన్ పవర్ డెస్క్:వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాల యంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ

వివరాలు 2లో..

- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ తీవ్ర విమర్శలు
- 31% మంది విదేశీయులే, ఆర్థికంగా ప్రయోజనం లేదన్న ట్రంప్
- విదేశీ విద్యార్థుల వివరాలివ్వట్లేదని హార్వర్డ్‌పై ఆరోపణ
- ప్రభుత్వ నిర్ణయాన్ని నిలిపివేసిన అమెరికా కోర్టు
- ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమన్న హార్వర్డ్ విశ్వవిద్యాలయం

## ఉక్రెయిన్ పై 367 క్షిపణులతో భీకర దాడులు చేసిన రష్యా... జెలెన్‌స్కీ ఆగ్రహం

- ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి
- 30కి పైగా నగరాలు, గ్రామాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లు
- చిన్నారులు సహా 12 మందికి పైగా మరణం, ఆస్తులకు తీవ్ర నష్టం
- రష్యా చర్యలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్ర ఆగ్రహం



పెన్ పవర్ డెస్క్:రష్యా మొత్తం 367 క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్ పై విరుచుకుపడింది. ఈ దాడుల్లో కనీసం 12 మంది మరణించగా,

వివరాలు 2లో..

ఎడిటర్ వ్యూ

# కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు వారేనా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎయిర్ పోర్టులో చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అసలు కేసీఆర్ చుట్టూ ఉన్న కోటరీ ఎవరు? పక్కన ఉన్న దెయ్యాలు ఎవరు? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మాత్రమే కాదు.. గులాబీ పార్టీలో కూడా హాట్ టాపిక్ గా మారింది. గత కొద్ది సంవత్సరాల నుంచి కల్వకుంట్ల కవిత మాత్రమే కేసీఆర్ ను దగ్గర నుంచి చూసి ఉంటారు. ఎందరో నేతలు చూస్తున్నా నిరంతరం కేసీఆర్ చుట్టూ ఉన్న కోటరీ పై కవితకు మాత్రమే ఖచ్చితమైన సమాచారం అందుతుంది. కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ అక్కడకు వచ్చి ఎవరెవరు కలుస్తున్నారన్న దానిపై కవితకు ఎప్పటికప్పుడు నివేదిక అందించేవారు కూడా లేకపోలేదు.

**హాట్ టాపిక్ గా మారి...**

దీంతో కల్వకుంట్ల కవిత కామెంట్స్ చేసిన కోటరీ, దెయ్యాలు ఎవరన్న దానిపైనే చర్చ జరుగుతుంది. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ లో కోవర్టులను పక్కకు తప్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కేసీఆర్ దేవుడని, కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్నారంటే కవితకు అక్కడ కేసీఆర్ ను ప్రభావితం చేస్తున్నది ఎవరన్నది పక్కాగా తెలిసిన తర్వాత మాత్రమే ఈ వ్యాఖ్యలు చేశారు. తాను రెండు వారాల క్రితం తాను కేసీఆర్‌కు లేఖ రాస్తే, దానిని ఇప్పుడు బయటపెట్టడంపై కూడా కవిత ఆశ్చర్యపోయారు. తనపై కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్న కవిత కేసీఆర్ కుమార్తైనైన తాను రాసిన లేఖే బయటికి వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏమిటని కవిత అన్నారంటే దాని వెనక పెద్ద హస్తాలే ఉన్నట్లు ఆమెచెప్పకనే చెప్పారు.

**వారు వీరేనా?**

కల్వకుంట్ల కవిత అనుమానం నలుగురిపైనే ఉనట్లు గులాబీ పార్టీలో చర్చ జరుగుతుంది. ఒకటి తన సోదరుడు కల్వకుంట్ల తారక రామారావు కాగా, రెండో వ్యక్తి కేసీఆర్ మేనల్లుడు హరీశ్ రావు, సంతోష్ తో పాటు పల్లా రాజేశ్వర్ రెడ్డిపైనే అనుమానం ఉన్నట్లు పార్టీలో పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. కేసీఆర్ వద్దకు స్వతంత్రగా వెళ్ళి చర్చించే సమయం, వీలు ఈ నలుగురికి మాత్రమే ఉంటుందని కవిత అనుమానంగా చెబుతున్నారు. అందుకే పేర్లు నేరుగా చెప్పకుండా కేవలం దెయ్యాలంటూ అనడంతో నేరుగా వారితో వార్ కు కవిత సిద్ధమయ్యారనే అర్థమవుతుంది. ఈ నలుగురు మాత్రమే తనను కేసీఆర్ కు దూరం చేశారన్న బాధ కూడా కల్వకుంట్ల కవితలో కనపడుతుంది. అందుకే దెయ్యాలంటూ.. కోటరీ అంటూ ఆ నలుగురిని కవిత టార్గెట్ చేశారంటున్నారు. అయితే దీనిపై ఎవరూ స్పందించకపోవడానికి కూడా కవితతో పెట్టుకోవడం ఎందుకని అందరూ మౌనంగా ఉంటున్నారు.

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చే అవకాశముంది.వైకాపా హయాంలో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరదాపురం సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి టన్నుల కొద్ది క్వార్ట్జ ఖనిజాన్ని తవ్వి తరలించారంటూ మైనింగ్ అధికారి బాలాజీనాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫిబ్రవరి 16న పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు వినియోగించారని మైనింగ్ అధికారి పేర్కొన్నారు.. ప్రశ్నించిన గిరిజనులను బెదిరించారన్నారన్నారు. ఈ కేసులో నాలుగో నిందితుడిగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి.. ముందస్తు బెయిలు పిటిషన్‌తో పాటు తనపై కేసును కొట్టేయాలంటూ హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ ఊరట దక్కలేదు. ముందస్తు బెయిలు పిటిషన్ వేసినా ఎదురుదెబ్బే తగిలింది. దీంతో గత రెండు నెలలుగా పరారీలో ఉన్న కాకాణి ఎట్టకేలకు కేరళలో ఏపీ పోలీసులకు చిక్కారు.

## కరోనాతో 21 ఏళ్ళ యువకుడు మృతి.. థానేలో విజృంభిస్తున్న వైరస్..

- మొదటి పేజీ తరువాయి

ఆసుపత్రిలో కరోనాతో 21 ఏళ్ళ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు అధికారులు. మృతుడు కామోర్బోడిటీస్ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. మృతుడు డయాబెటిస్ సంబంధిత సమస్యలతో గురువారం ( మే 22 ) ఆసుపత్రిలో చేరారని, శుక్రవారం ( మే 23 ) రాత్రి ఆయనకు కోవిడ్ పరీక్షలో పాజిటివ్‌గా తేలిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.ఆదివారం ( మే 25 ) నాటికి థానేలో 8 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయని.. మొత్తం 18 యాక్టివ్ కేసులు ఉన్నాయని తెలిపారు అధికారులు. అయితే.. కొత్త వేరియంట్ ప్రమాదకరం కాదని.. వైరస్ లక్షణాలు కనిపించినవారు సకాలంలో పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు అధికారులు.పరిస్థితి అదుపులో ఉందని.. ప్రజలు భయపడవద్దని తెలిపింది థానే మున్సిపల్ కార్పొరేషన్. ఇదిలా ఉండగా.. కర్ణాటకలో కూడా కరోనా కేసులో మృతి చెందడం కలకలం రేపింది. బెంగళూరులోని ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 84 ఏళ్ల వృద్ధుడు శరీరంలోని అవయవాలు ఫెయిల్ అయ్యి చనిపోయాడు. ఆస్పత్రిలో చేరిన తర్వాత నిర్వహించిన పరీక్షలో కోవిడ్-19 పాజిటివ్ గా వచ్చినట్లు తెలిపారు అధికారులు. శనివారం రిపోర్టు రావడంతో చికిత్స మొదలు పెట్టారు. కానీ .. అర్గాన్స్ ఫెయిల్ అవ్వడంతో చనిపోయాడు.

కర్ణాటక ఆరోగ్య శాఖ వివరాల ప్రకారం.. కర్ణాటకలో 38 కేసులు నమోదవ్వగా... అందులో బెంగళూరులోనే 32 పాజిటివ్ కేసులు నమోదు కావడం అధికారులను ఆందోళనకు గురిచేస్తోంది.

# కుప్పంలో సీఎం చంద్రబాబు గృహప్రవేశం

- మొదటి పేజీ తరువాయి

అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**శిరసు వంచి నమస్కరిస్తున్నా: భువనేశ్వరి**

కుప్పంలో సొంతింటి గృహప్రవేశ కార్యక్రమం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. 36 ఏళ్లుగా తమ కుటుంబానికి అండగా ఉంటూ, తమను ముందుకు నడిపిస్తున్న ఆత్మబంధువులైన కుప్పం ప్రజల ఆశీస్సుల నడుమ గృహప్రవేశం జరిగిందన్నారు. కల్మషం లేని మంచి మనుషుల మధ్య తమ కుటుంబ సభ్యులుగా భావించే ప్రజల ఆశీర్వాదంతో జరిగిన కార్యక్రమం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. సొంతింటి పండుగలా నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల మధ్య జరిగిన ఈ శుభకార్యం తనకు ఎన్నటికీ గుర్తుండిపోతుందని చెప్పారు. కుప్పం నియోజకవర్గ ప్రజల దీవెనలకు, ఆత్మీయతకు, అభిమానానికి, మద్దతుకు శిరస్సు వంచి నమస్కారాలు తెలుపుకొంటున్నట్టు భువనేశ్వరి పేర్కొన్నారు.

## విచిత్ర వాతావరణం: రోహిణి కార్తెలో భారీ వర్షాలు...!

- మొదటి పేజీ తరువాయి

మన మనలో మెదలాడుతూ ఉంటుంది. ఈ ఏడాది రోహిణి కార్తె మే 25 న ప్రారంభమైంది. అయితే ఈ ఏడాది అకాల వర్షాలు, అల్పపీడనం కారణంగా వేసవి కాలం.. వర్షాకాలంగా మారింది. ఈ ఏడాది ( 2025) మే 25 ఆదివారం నుంచి రోహిణి కార్తె ప్రారంభమైంది. ఈ ఏడాది 8 రోజులు ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేనట్లే కనిపిస్తోంది. మరో 2-3 రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లోకి అవి ప్రవేశించడంతో రోళ్లు పగిలే ఎండలు ఉండవని భావిస్తున్నారు.

ఈ ఏడాది ( 2025) వేసవికాలం తన సంప్రదాయ లక్షణాలను వదిలేసినట్లుగా కనిపిస్తోంది. రోళ్లు .. రోకళ్లు పగిలేలా ఎండలు ఉండాల్సిన పరిస్థితి .. అయితే దానికి విరుద్దంగా వానలు కురుస్తుండటంతో విచిత్ర వాతావరణం నెలకొంది. రోహిణి కార్తెలో వానలు కురుస్తుండటంతో వేసవికాలంలో వర్షాకాలం వాతావరణం ఏర్పడింది. మే 25 న రోహిణి కార్తె ప్రారంభమైనా, తాపత్రయానికి బదులు చల్లదనమే అధికంగా కనిపిస్తోంది. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం ... ఇప్పటికే నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయని ప్రకటించింది. వీటి ప్రభావంతో వేడి తగ్గిపోయి వర్షాలు కురవడంతో రైతన్నలు వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు. అయితే అకా వర్షాల కారణంగా భూమి సారంలో తేడా వచ్చే అవకాశం ఉందని రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ఈ మధ్య కాలంలో నెలలు నిండకుండా ప్రసవాలు జరిగినట్టు..ఈ ఏడాది (2025) నెల రోజులు ముందుగానే వర్షాకాలం ప్రారంభమైంది. ఇప్పుడు వర్షాలు పడి... సరైన సమయంలో వర్షాలు పడకపోతే పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తమవుతోంది. ఖరీఫ్? పంటను సాగుచేసే వారు.. వాతావరణంలో మార్పులు ఎలా ఉన్నా.. వారి జాగ్రత్తలో వారు ఉండటం మంచిది.. మరి రోహిణి కార్తెలో వర్షాలు రైతన్నలకు ఎంతవరకు మేలు చేకూరుతుందో వేచి చూడాలి. . .

## ఉక్రెయిన్ పై 367 క్షిపణులతో భీకర దాడులు చేసిన రష్యా... జెలెన్స్కీ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

డజన్ల కొద్దీ ప్రజలు గాయప డ్డారు. ఉక్రెయిన్ వైమానిక దళ ప్రతినిధి యూరీ ఇగ్నాత్ మాట్లాడుతూ, 2022లో పూర్తిస్థాయి దండయాత్ర మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ భూభాగంపై ఇంత పెద్ద సంఖ్యలో వైమానిక ఆయుధాలతో జరిగిన దాడి ఇదే అత్యంత భారీది అని ఆయన పేర్కొన్నారు.

కీవ్ నగరంలోనే నలుగురు మరణించగా, 16 మంది గాయపడ్డారు. డ్రోన్ శకలాలు పడి నివాస భవనాలు, ఒక వసతిగృహం దెబ్బతిన్నాయి. “నిద్రలేని రాత్రి తర్వాత ఉక్రెయిన్‌లో ఇది ఒక కష్టతరమైన ఆదివారం ఉదయం” అని విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జైటోమిర్ ప్రాంతంలో 8, 12, 17 ఏళ్ల ముగ్గురు చిన్నారులు మరణించిన వారిలో ఉన్నారు. ఖ్మెల్నిట్స్కీలో నలుగురు, మైకోలైవ్‌లో ఒకరు మృతిచెందారని అత్యవసర సేవల అధికారులు తెలిపారు. అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయి. మార?లివ్కా గ్రామంలో అనేక ఇళ్లు నేలమట్టమయ్యాయి.

**ఉక్రెయిన్ అధ్యక్షుడు**

వొలోదిమిర్ జెలెన్స్కీ రష్యా చర్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “సాధారణ నగరాలపై ఉద్దేశపూర్వకంగా దాడులు చేస్తోంది” అని రష్యాపై ఆరోపణలు గుప్పించారు. “రష్యా నాయకత్వంపై నిజంగా బలమైన ఒత్తిడి తీసుకురాకపోతే ఈ క్రూరత్వాన్ని ఆపలేము” అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కఠినమైన ఆంక్షలు విధించాలని ఆయన అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.

## ఆ విద్యార్థుల వివరాలు నాకు కావాలి

- మొదటి పేజీ తరువాయి

విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా, ఆ విద్యార్థులు వస్తున్న కొన్ని దేశాలు అమెరికాకు మిత్రదేశాలు కాకపోవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ట్రూత్ సోషల్’లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. “హార్వర్డ్‌లో దాదాపు 31 శాతం మంది విద్యార్థులు విదేశీయులేనని, వారి విద్య కోసం ఆయా దేశాలు, కొన్ని సందర్భాల్లో అమెరికాకు ఏమాత్రం స్నేహపూర్వకంగా లేని దేశాలు కూడా ఒక్క పైసా చెల్లించడం లేదని, భవిష్యత్తులో చెల్లించే ఉద్దేశం కూడా వాటికి లేదని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు? ఈ విషయం మాకెవరూ చెప్పలేదు!” అని ట్రంప్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయానికి అమెరికా ప్రభుత్వం బిలియన్ల కొద్దీ డాలర్ల నిధులు సమకూరుస్తున్నప్పటికీ, విదేశీ విద్యార్థుల గురించి అడిగిన సమాచారం ఇవ్వడంలో హార్వర్డ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ట్రంప్ విమర్శించారు. “ఆ విదేశీ విద్యార్థులు ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నాం.

ఇది సహేతుకమైన కోరిక, ఎందుకంటే మేము హార్వర్డ్‌కు బిలియన్ల డాలర్లు ఇస్తున్నాం. కానీ హార్వర్డ్ ఆ వివరాలు వెల్లడించడం లేదు. మాకు ఆ విద్యార్థుల పేర్లు, వారు ఏ దేశాలకు చెందినవారో తెలియాలి. హార్వర్డ్ వద్ద 52 మిలియన్ డాలర్లు ఉన్నాయి, వాటిని వాడుకోండి. అంతేగానీ, ఫెడరల్ ప్రభుత్వం మీకు నిధులు మంజూరు చేయాలని అడగడం మానండి!” అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాగా, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుకు హార్వర్డ్‌కు ఉన్న అధికారాన్ని ఉపసంహరించుకోవాలని ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రయత్నాన్ని శుక్రవారం ఒక అమెరికా కోర్టు నిలిపివేసింది. విద్యావిధానాలను ట్రంప్ విధానాలకు అనుగుణంగా మార్చాలన్న వైట్‌హౌస్ ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారింది.

## ‘మత్తోడు ఇంతకింతా అనుభవిస్తాడు’..

- మొదటి పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని వైద్య పరీక్షల కోసం నిన్న విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆ సమయంలో పేర్ని నాని, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ తమ అనుచరులతో కలిసి ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రి లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని భద్రతా సిబ్బంది అడ్డుకోగా, వారిని పక్కకు నెట్టివేసి ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో భద్రతా సిబ్బంది, పోలీసులు వారిని నిలువరించారు. ఈ క్రమంలో పోలీసులతో పేర్ని నాని వర్గీయులకు వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నిందితుడిని కలవడానికి వీల్లేదని పోలీసులు స్పష్టం చేసి, వారిని వెనక్కి పంపించారు.అనంతరం, అక్కడ విధుల్లో ఉన్న వైద్య సిబ్బందితో వైసీపీ నేతలు మాట్లాడి వంశీ ఆరోగ్య పరిస్థితి బాగోలేదని, వెంటనే ఆసుపత్రిలో చేర్చుకోవాలని ఒత్తిడి తెచ్చినట్టు సమాచారం. అయితే, వైద్య పరీక్షలన్నీ నిర్వహించిన అనంతరం వంశీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. దీంతో వైసీపీ నేతలు వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

**పేర్ని నాని తీవ్ర వ్యాఖ్యలు**

వల్లభనేని వంశీని ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్‌గా చేర్చుకోలేదన్న కోపంతో బయటకు వచ్చిన పేర్ని నాని ఆసుపత్రి సూపరింటెండెంట్, మత్తు వైద్య నిపుణుడు డాక్టర్ ఎ.వి.రావును ఉద్దేశించి తీవ్ర పదజాలంతో దూషణలకు దిగారు. “ఈ మత్తోడు.. ఆసుపత్రిలో ఉద్యోగానికి వచ్చినప్పటి నుంచి బెజవాడలోనే ఉంటున్నాడంట. అంటే ఎంతమందికి చెంచాగిరీ చేస్తే ఇన్నాళ్లూ ఇక్కడున్నాడో. చంద్రబాబు, లోకేశ్‌కు అతడు చెంచాగిరీ చేస్తున్నాడు. ఈ మత్తోడు ఇంతకింతా అనుభవించే రోజు వచ్చి తీరుతుంది” అని పేర్ని నాని వ్యాఖ్యానించినట్టు తెలిసింది.

**మంత్రి సత్యకుమార్ ఖండన**

విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్, ఇతర వైద్యులపై పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తీవ్రంగా ఖండించారు. “రోగులకు సేవలు అందించే వైద్యుల మనోభావాలు దెబ్బతినేలా పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, క్షమాపణలు చెప్పాలి” అని మంత్రి సత్యకుమార్ డిమాండ్ చేశారు.

**వైద్యుల సంఘం హెచ్చరిక**

పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ జయధీర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. వైద్యులపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై వైద్య వర్గాల నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## ఆ నలుగురిలో నేను లేను.. ఆ నలుగురితో నాకు సంబంధం లేదు

- మొదటి పేజీ తరువాయి

కావడంతో టాలీవుడ్ పై ఎప్పుడూ సానుకూలంగా ఉండే పవన్ ఒక్కసారిగా ఉగ్రరూపం ప్రదర్శించడంతో తెలుగు ఇండస్ట్రీలో కలకలం రేగింది. పవన్ ‘హరిహర వీరమల్లు’ సినిమా రిలీజ్ కానున్న సమయంలోనే థియేటర్ల మూసివేత నిర్ణయం తీసుకోవడంతో చిత్ర పరిశ్రమలో ఏదో జరుగుతోందన్న వాదనలకు బలం చేకూర్చుతోంది. ఈ నేపథ్యంలో, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ నేడు మీడియా ముందుకు వచ్చారు. పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ అవుతున్న సమయంలో థియేటర్ల మూసివేత నిర్ణయం దుస్సాహసం అని విమర్శించారు. పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు సాయం చేస్తున్న వ్యక్తి... కానీ సినీ పరిశ్రమకు చెందిన ఏ సంస్థకు చెందినవాళ్లు కూడా ఏపీ ప్రభుత్వ పెద్దలను కలవలేదని అన్నారు. ప్రభుత్వానికి సంబంధం లేదని కొందరు అంటున్నారని... అలాంటప్పుడు గత ప్రభుత్వ పెద్దలను ఎందుకు కలిశారని అల్లు అరవింద్ నిలదీశారు. “మనకు కష్టం వచ్చిందనే కదా అప్పటి ముఖ్యమంత్రిని కలిశారు... మరి ఇవాళ సినీ పరిశ్రమలో చాలా సమస్యలు ఉన్నాయి. ఇలాంటప్పుడు అందరూ కూర్చుని ఏం చేయాలనేది చర్చించాలి కదా! నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ మధ్య సమస్యలుంటే చర్చించుకోవాలి” అని హితవు పలికారు. రెగ్యులర్ గా జరిగే ఫిలిం ఛాంబర్ సమావేశాలకు తాను వెళ్లనని అల్లు అరవింద్ స్పష్టం చేశారు. అయితే, సినీ పరిశ్రమకు ఏదైనా సమస్య వస్తే తన మద్దతు తప్పకుండా ఉంటుందని అన్నారు. ఆ ‘నలుగురి’ కబంధ హస్తాల్లో చిత్ర పరిశ్రమ ఉందంటూ ప్రచారం చేస్తున్నారని, ఆ ‘నలుగురి’లో తాను లేనని, బయటికి వచ్చేశానని అల్లు అరవింద్ కరాఖండీగా చెప్పారు. ఆ ‘నలుగురు’ కాస్తా ఇప్పుడు 10 మంది అయ్యారు... వారిలో నన్ను కలపవద్దని మీడియాను కోరుతున్నా అని విలేకరులతో అన్నారు.

తాను 50 ఏళ్లుగా సినిమాలు తీసే వృత్తిలో ఉన్నానని, తెలంగాణలో తనకు ఒక్క థియేటర్ కూడా లీజులో లేదని అల్లు అరవింద్ స్పష్టం చేశారు. ఏపీలో 1,500 థియేటర్లు ఉంటే, అందులో ప్రస్తుతం తనకు 15 మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. ఆ 15 థియేటర్లను ఒక్కొక్కటిగా వదిలేసుకుంటూ వస్తున్నానని అన్నారు. లీజు పూర్తయ్యాక రెన్యువల్ చేయొద్దని మా సిబ్బందికి చెప్పాను అని వివరించారు. థియేటర్ల మూసివేతపై ఏపీ మంత్రి మాట్లాడింది సమంజసమే అనుకుంటున్నానని అల్లు అరవింద్ అభిప్రాయపడ్డారు. థియేటర్లకు సంబంధించి మూడు మీటింగులు జరిగాయని, తాను మాత్రం ఏ మీటింగుకు వెళ్లలేదని, తమ వాళ్లను కూడా వెళ్లొద్దని చెప్పానని వెల్లడించారు. ఒకటో తేదీ నుంచి థియేటర్లు మూసివేస్తామని ఏకపక్షంగా ఎలా అంటారని మండిపడ్డారు. థియేటర్లు మూసివేస్తామని పవన్ కల్యాణ్ ను వారు బెదిరిస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన నిర్ణయం... పెద్ద కొడుకు తేజ్ ప్రతాప్ పై ఆరేళ్ల బహిష్కరణ వేటు

- మొదటి పేజీ తరువాయి

లాలూ ప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఈ సంచలన నిర్ణయాన్ని ఆయన ‘ఎక్స్’ (గతంలో ట్విట్టర్) సోషల్ మీడియా వేదిక ద్వారా వెల్లడించారు.

లాలూ ప్రసాద్ యాదవ్ తన పోస్టులో, “వ్యక్తిగత జీవితంలో నైతిక విలువలను విస్మరించడం వల్ల సామాజిక న్యాయం కోసం మనం చేస్తున్న సమష్టి పోరాటం బలహీనపడుతుంది. పెద్ద కుమారుడి కార్యకలాపాలు, బహిరంగ ప్రవర్తన, బాధ్యతారహిత వైఖరి మన కుటుంబ విలువలకు అనుగుణంగా లేవు. అందువల్ల, అతన్ని పార్టీ నుంచి, కుటుంబం నుంచి తొలగిస్తున్నాను. ఇప్పటి నుంచి పార్టీలో గానీ, కుటుంబంలో గానీ అతనికి ఎలాంటి పాత్ర ఉండదు” అని పేర్కొన్నారు. అంతేకాకుండా, “అతను తన వ్యక్తిగత జీవితంలోని మంచి చెడులు, యోగ్యత అయోగ్యతలను చూసుకోగల సమర్థుడు. అతనితో సంబంధాలు పెట్టుకునే వారు తమ విచక్షణ మేరకు నిర్ణయించుకోవచ్చు” అని లాలూ వ్యాఖ్యానించారు.

తేజ్ ప్రతాప్ యాదవ్, అనుష్క యాదవ్ అనే మహిళతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు, ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఓ ఫొటోలో అనుష్క, తేజ్ ప్రతాప్ కోసం కర్వా చౌత్ పూజలు నిర్వహిస్తున్నట్లు కనిపించింది. వీరిద్దరూ గత 12 ఏళ్లుగా ప్రేమించుకుంటున్నారని, ఇటీవల తమ సంబంధాన్ని బహిర్గతం చేశారని వార్తలు వస్తున్నాయి. ఈ విషయంపై కుటుంబ సభ్యులతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా, ముందస్తు చర్చ లేకుండా తేజ్ ప్రతాప్ వ్యవహరించిన తీరు లాలూ ప్రసాద్ యాదవ్‌ను దిగ్భ్రాంతికి గురిచేసినట్లు కుటుంబ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.ఈ పరిణామాలపై తేజ్ ప్రతాప్ సోదరుడు, బీహార్ శాసనసభ ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ స్పందించారు. “వ్యక్తిగత జీవితం, రాజకీయ జీవితం వేర్వేరు. మా అన్నయ్య విషయానికొస్తే, తన వ్యక్తిగత జీవితం గురించి నిర్ణయాలు తీసుకునే హక్కు ఆయనకుంది. కానీ ఈ విషయం మాకు కూడా మీడియా ద్వారానే తెలిసింది. మాకు ముందస్తు సమాచారం లేదు” అని తేజస్వి మీడియాకు తెలిపారు.అదే సమయంలో, కుటుంబ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను సమర్థించలేమని ఆయన స్పష్టం చేశారు. “మేము ప్రజా ప్రతినిధులం. మా నుంచి ప్రజలు ఆశించే గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడుకోవాలి. కుటుంబానికి లేదా పార్టీకి అపఖ్యాతి తెచ్చే ప్రవర్తనను మేము ఏమాత్రం సమర్థించం లేదా సహించం” అని తేజస్వి అన్నారు. పార్టీ అధ్యక్షుడు లాలూ యాదవ్ తన అభిప్రాయాలను స్పష్టం చేశారని, పార్టీ ఆయన నిర్ణయానికే కట్టుబడి ఉంటుందని తేజస్వి యాదవ్ పునరుద్ఘాటించారు.హసన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న తేజ్ ప్రతాప్ యాదవ్, గతంలో పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన తన విపరీతమైన బహిరంగ ప్రవర్తన, అసాధారణ ప్రకటనల కారణంగా తరచూ వివాదాల్లో చిక్కుకుంటూ ఉంటారు. గతంలో తన మాజీ భార్య ఐశ్వర్య రాయ్ (మాజీ సీఎం దరోగా రాయ్ కుమార్తె)తో, అలాగే కుటుంబ సభ్యులతో కూడా ఆయన సంబంధాలు దెబ్బతిన్నాయని, ఇది యాదవక కుటుంబంలోని అంతర్గత కలహాలపై అనేక ఊహాగానాలకు తావిస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# టిడిపి 85 వార్డ్ అధ్యక్షుడు కి ఘన సన్మానం



**గాజువాక : పెన్ పవర్ ,మే 25** తెలుగుదేశం పార్టీకి, 85 వ వార్డు ప్రజలకు చేసిన సేవలను గుర్తించి రెండువసారి వార్డు అధ్యక్షుడు గా నియమించినందుకు 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ని హెల్పింగ్ హాండ్స్ సేవా సంఘం సభ్యులు పినమడకలో ఘనం గా సన్మానించారు . ఈ సందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ నాకు ఎప్పుడూ ప్రతి ఒక్కరు కూడా మద్దతుగా నిలబడితే నేను మరిన్ని సేవలు పార్టీకి,ప్రజలకి అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు ప్రెసిడెంట్ దివాకర్ కడవల నాయుడు, గెద్దాడ రమేష్, సీనియర్ నాయకుడు నెల్లి సాదూరావు, వార్డు ఉపాధ్యక్షుడు కడవల రమణ, గొల్లివిల్లి నూకరాజు, అండిబోయిన మంగరాజు, గెద్దాడ అప్పలకొండ, కడవల లక్ష్మణ, యువకులు తదితరులు పాల్గొన్నారు.


పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా


# బీసీ వెల్ఫేర్ హాస్టల్ నూతన భవనం ప్రారంభం-జిల్లా కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 25 :** పెదగంట్యాడ మండలంలోని ఇస్లాంపేట ప్రాంతం లో నిర్మించిన బీసీ వెల్ఫేర్ హాస్టల్ను విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. ఈ హాస్టల్ భవనాన్ని సీఈఆర్ నిధులు ద్వారా నిర్మించగా, దీనికి అర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన సహాయాన్ని అందించింది. రూ. 97 లక్షలతో నిర్మించిన ఈ హాస్టల్ నిర్మాణం స్థానిక బీసీ విద్యార్థులకు సురక్షిత, అనుకూల వసతి ఏర్పాటుగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో విద్యార్థుల ఉన్నత విద్యకు సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల సిఎఆర్ నిధుల వినియో గంతో సామాజిక అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతుండటం శుభపరిణామమ ని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎం.రవీంద్రనాథ్, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్, వైజాగ్ స్టీల్ అసెట్, డి ఎస్ వర్మ ఇతర సంస్థ ప్రతినిధులు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, వసతి గృహ సంక్షేమ అధికా రులు , గ్రామస్థాయిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని యోగాంధ్రలో భాగస్వాములను చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 25 :** జిల్లావ్యాప్తంగా జూన్ 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న యోగాంధ్రా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ పని ఒత్తిడిలో పడి వారి ఆరోగ్యం పట్ల సరైన దృష్టి సారించడం లేదని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములను చేయాలని అన్నారు.

అయితే యోగాను శిక్షకుల ద్వారా వారి సమక్షంలో మాత్రమే చేయాలని, ఇందుకోసం మాస్టర్ ట్రైనీలను సిద్ధం చేసినట్లు తెలిపారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించేలా షెడ్యూల్ ను అధికారులకు పంపడం జరిగిందన్నారు.

షెడ్యూల్ లో సూచించిన మేరకు కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. నెల రోజుల పాటు గ్రామ, వార్డు, మండల, జిల్లాస్థాయిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులతో వారి కుటుంబసభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు తదితరులు అందరూ పాల్గొనేలా చేయాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ యోగాంధ్ర యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# పరీక్షలు ప్రశాంత వాతావరణం లో నిబంధనలకు అనుగుణంగా

**యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మే 25 :** జిల్లాలో ఆదివారం నిర్వహించిన యూపీఎస్సీ ప్రిలిమినరీ పరీక్షల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్థానికంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించి, ఏర్పాట్ల ను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయం దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కాలేజీ, అక్కయ్యపాలెం కేంద్రీయ విశ్వవిద్యాలయం కేంద్రాలను సందర్శించారు. పరీక్షల సజావు నిర్వహణ, అభ్యర్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, అభ్యర్థులకు త్రాగు నీరు, విశ్రాంతి ప్రాంతాలు, సూచన బోర్డులు వంటి ఏర్పాట్లు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణం లో, నిబంధనలకు అనుగుణంగా జరుగుతున్నా యన్న కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మరింత బాధ్యతతో పని చే యాలన్నారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా చూడాలని సూచించారు.

ఈ తనిఖీలో రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖల అధికారులు కలెక్టర్‌కు తోడుగా ఉన్నారు.

# బ్యాంకింగ్ సేవల పేరుతో మోసాల దందా...

# రానున్న రోజుల్లో ఏముంటుంది?




**పెన్ పవర్, మే 25 :** హుకుంపేట మండలంలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం సేవలు సక్రమంగా లేకపోవడం, బీసీల అధిక వసూళ్ల దందా, థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా డబ్బు వసూలు చేయడం వంటి సమస్యలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే ప్రమాదం ఉందని గ్రామస్తులు భావిస్తున్నారు.

**ఏటీఎంల పునరుద్ధరణే మార్గమా?**

ఖాతాదారుల సమస్యలకు పూర్తి పరిష్కారం ఏటీఎంల పనితీరును మెరుగుపరచడమేనని భావిస్తున్నారు. బ్యాంక్ అధికారులు మరింత బాధ్యత తీసుకుని, ఏటీఎంలను నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్థుల అభిప్రాయం.

**బీసీ వ్యవస్థపై కఠిన నిబంధనలు ఉండకపోతే..?**

ప్రస్తుతం బీసీ సెంటర్లను నియంత్రించే సరైన విధానం లేకపోవడం వల్లే, 1000 రూపాయలపై 20 నుంచి 50 రూపాయలు వరకు అధిక వసూళు చేయడం జరుగుతోంది. ఈ పరిస్థితి కొనసాగితే, గ్రామాల్లోని సాధారణ ప్రజలు, వృద్ధులు, చిన్న వ్యాపారులు మరింత భాదితులవుతారు.

**థర్డ్ పార్టీ యాప్‌ల దోపిడీపై ఏం చర్య?**

థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా ఆధార్ ఆధారిత నగదు విత్‌డ్రాయల దందా రాబోయే రోజుల్లో మరింత విస్తరించే అవకాశముంది. ఈ పరిస్థితిని అడ్డుకోకుండా వదిలేస్తే, భవిష్యత్తులో ఖాతాదారులు సొంత డబ్బు కోసం వడ్డీ కట్టాల్సిన పరిస్థితి తప్పదు.

**సమాధానం ఎక్కడ..?**

ఇప్పటికైనా బ్యాంకింగ్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడం, ఏటీఎంలను సక్రమంగా నిర్వహించడం, బీసీ సెంటర్ల దందాపై కఠిన చర్యలు తీసుకోవడం అవసరం. లేదంటే, బ్యాంకింగ్ సేవలు అంటేనే ఒక భయానక అనుభవంగా మారే రోజులు దరిచేరుతున్నాయని స్థానికుల ఆందోళన.

**సమాజం కోసం కొంత సమయం వెచ్చించగలరా..?**

సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సభ్యులు కలసి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలి. లేకపోతే, సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయని హుకుంపేట ప్రజలు గళమెత్తుతున్నారు.

# బోరు ఉంది వాటర్ ట్యాంకు ఉంది- విద్యుత్ సరఫరా లేదు

- నెలలు గడుస్తున్న బోరుకు విద్యుత్తు సరఫరా ఇవ్వని అధికారులు
- మంచినీటికి ఇబ్బంది పడుతున్న రౌరింతాడా గ్రామస్తులు





**చింతపల్లి,పెన్ పవర్,మే 25:-** చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతీ రౌరింతాడ గ్రామంలో సుమారు 23 లక్షల అంచనా వ్యయంతో గ్రామస్తులకు మంచినీరు అందించాలనే లక్ష్యంతో జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మంచినీటి మోటర్ ను ఏర్పాటు చేశారు. మోటర్ నుండి గ్రామస్తులకు కుళాయిల ద్వారా నీరు అందించడం కొరకు వాటర్ ట్యాంక్ ను నిర్మించారు. వీటిని నిర్మించి నెలలు గడుస్తున్న గ్రామంలో మంచినీటి సరఫరా పునరుద్ధరణ జరగలేదు. అందుకు ప్రధానమైన కారణం బోరు ఉంది, వాటర్ ట్యాంకు ఉంది కానీ బోరుకు విద్యుత్ సప్లై మాత్రం ఇవ్వలేదు. నెలలు గడుస్తున్న బోర్ కు విద్యుత్ సప్లై ఇవ్వటం కొరకు విద్యుత్ స్తంభాలను కానీ, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు గాని ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. బోరు మరియు వాటర్ ట్యాంకు అలంకారప్రాయంగా కనిపిస్తున్నాయి తప్ప గ్రామస్తులకు ఉపయోగకరంగా లేవని గ్రామస్తులు మంచినీటి కొరకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని జనసేన పార్టీ నాయకులు పోటుకూరి జయరాజ్ తెలిపారు. అసలే వర్షాకాలం రాబోతుంది. వర్షాలకు నీరు కలుషితం అయ్యే ప్రమాదముంది. కావున ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి రౌ రింతాడా గ్రామంలో ఏర్పాటు చేసిన బోరుకు తక్షణమే విద్యుత్తు సప్లై అందించి గ్రామస్తులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వామపక్షపార్టీలు , కార్మిక సంఘాలు నుండి ఉక్కు కార్మికులు తస్మాత్ జాగ్రత్త




**గాజువాక :పెన్ పవర్ ,మే 25 :** విశాఖ ఉక్కు లో జరుగుతున్న ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు ఇస్తున్న ప్యాకేజీకి ఆశపడి కూటమి ప్రభుత్వం పైన మరియు ప్రజాప్రతినిధుల పైన విషం చిమ్మాలని ప్రయత్నిస్తున్న వామపక్ష కార్మిక సంఘాలు వారి పార్టీల కబంధహస్తాల నుంచి బయటపడి ఇప్పుడిప్పుడే పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకోవాలని భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కర్ణం రెడ్డి నర్సింగ్ రావు , గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ , రాష్ట్ర జనసేన నాయకులు గంధం వెంకట్రావు కోరారు. స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో కూటమి నాయకులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం హయాంలో అదానికి పోర్టును అమ్మి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించి ఉక్కు భూములను కొట్టేయాలని ప్రయత్నించిన పార్టీకు వత్తాసు పలికిన వామపక్ష నాయకులు స్టీల్ ప్లాంట్ పూర్వవైభవానికి 15 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ కేటాయించడమే కాకుండా గర్భం మరియు సారిపల్లి మైన్స్ కేటాయించి నూటికి నూరు శాతం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వంపై చిల్లర ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు . ప్రధానమంత్రి మోదీ సారధ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో స్థానిక శాసనసభ్యుడు ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు స్థానిక పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సంపూర్ణమైన న్యాయం జరుగుతుందని అన్నారు. వామపక్ష కార్మిక సంఘాల నాయకులు కార్మికుల నుంచి విశ్వాసాన్ని కోల్పోయి ఉన్నారని అన్నారు గడిచిన ఐదు రోజుల సమ్మెలో ప్లాంట్ పూర్వ వైభవం కోసం తొమ్మిది వేల పైచిలుకు కార్మికులు సమ్మెకు వ్యతిరేకంగా ఉన్నారని మిగిలిన వారు కూడా ఉత్పత్తి ఉత్పాదికలో పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహన్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచదార్ల ఉగ్రం స్టీల్ టి ఎన్ టి యు సి నాయకుడు కొల్లి శివ నాగేశ్వరరావు వి ఎస్ పి ఈ యు యూనియన్ ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల శ్రీనివాస్ నాయుడు జే ఎం ఎస్ యూనియన్ నాయకుడు వరసాల బాలకృష్ణ బి ఎం ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణ భారతీయ జనతా పార్టీ నాయకులు గు%శీ%టూరు శంకర్రావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో శిథిలావస్థకు చేరిన రోడ్లను కాలువలను పరిశీలన

- తక్షణమే పరిష్కరించాలి సంబందిత అధికారులకు సూచన
- వార్డు పర్యటనలో రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక :పెన్ పవర్ ,మే 25** జీవీయంసి 87వ వార్డు పర్యటనలో భాగంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం వార్డ్ పరిధిలో కొన్ని ప్రాంతాలలో పర్యటించారు . శిథిలావస్థకు చేరిన రోడ్లను కాలువలను గుర్తించడం జరిగింది. వాటికీ వెంటనే ఎస్టిమేషన్ వేయించి తక్షణమే పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని సచివాలయం సిబ్బందికీ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్ రాజు,కనకసత్యం, గండిమాన కనకరాజు, చొప్ప నూకరాజు, గెద్దాడ అప్పారావు, వెంకట్రావు, వర్క్ ఇన్స్పెక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలి...!

- వైద్యులు హాజరుపై ఉన్న ఆరోపణలు లేకుండా చేయండి
- ప్రసవాలు పెరగాలి... మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి..
- రిఫరల్ కేసులు సంఖ్య తగ్గేలా చూడండి..
- జిల్లా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ తో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్-22,** పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరిసుపిల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన జి.నాగ శివ జ్యోతి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలి అన్నారు. వైద్యుల హాజరు పై ఉన్న ఆరోపణలు ఇకపై లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గిరిజన నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధిక శాతం ఉండటం, వారంతా జిల్లా ఆసుపత్రి వైద్య సేవలపై ఆధారపడడం జరుగుతోందన్నారు. కాబట్టి జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రి ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి నుండి విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు రిఫరల్ కేసులు తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నపిల్లలకు, రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఆసుపత్రిలో పనిచేసినప్పుడు అందించిన సేవలు జిల్లా ప్రజలకు మళ్లీ అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి డా. నాగభూషణ రావును కూడా జిల్లా ఆస్పత్రిలో అవకాశం కల్పిస్తే గతంలో ప్రజలకు అందిన మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి అవసరమైనవన్నీ ప్రభుత్వం సమకూర్చాలన్నారు. రోగుల రద్దీకి తగ్గట్టు వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బంది తదితర వసతులు కల్పించాలన్నారు., అవసరమైన అదనపు గదులు, మరమ్మత్తుల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన రావు ఆదేశాల మేరకు నిర్వహించటం జరిగిందనారు.

## అటవీ సంరక్షణ జీవకోటి పరిరక్షణ..

- అడవుల సంరక్షణ పై అవగాహన కల్పించిన అటవీ శాఖ అధికారులు..
- పాల్గొన్న అక్షర స్కూల్ విద్యార్థులు..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -22,**స్థానిక కురుపాం లో గల అక్షర పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు కురుపాం అటవీ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రత్యేక వాహణంలో పెద్దకొండ రిజర్వు ఫారెస్ట్ కు తీస్కొని వెళ్లారు.అనంతరం అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ సంరక్షణ తో నే జీవకోటి పరిరక్షణ సాధ్యమవుతుందని కనుక అడవులను ఏ విధంగా పరిరక్షించుకోవాలి,అక్కడ జరుగుతున్న పనులు తదితర విషయాలపై పిల్లలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం లో అటవీ పరిధి అధికారి డి. గంగరాజు , అటవీ శాఖ సిబ్బంది, అక్షర స్కూల్ చైర్మన్ పి.సంతోష్ కుమార్ , పి. ఈ. టి మధు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ఆట పాట లతో పాటు విద్య పై దృష్టి పెట్టాలి



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-22,**ప్రభుత్వ పాఠశాల, కాగుమాను గూడ గ్రామం లో 2024-25 విద్యా సంవత్సరం చివరి పని దినానికి ముందు రోజు మంగవారం పాఠశాలలో ఉపాధ్యాయులు జి. శ్రీను వాసరావు, తోట.శంకర రావు ఆధ్వర్యం లో తల్లి,దండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో
ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలందరూ వేసవి సెలవులలో కూడా సరదాగా ఆడుతూ,పాడుతూ ఉంటూ రోజుకు ఒక గంట సమయమైనా ఇచ్చిన హెూమ్ వర్క్ చేయాలని,దీనికి తల్లి, దండ్రులు కూడా బాధ్యతగా శ్రద్ధ తీసుకోవాలన్నారు ,మరియు ఇంత వరకు ఈ విద్యా సవత్సరం లో విద్యార్థులు సాధించిన ప్రగతి నీ గూర్చి తల్లి, దండ్రులు
ముందర ఒక్కొక్క విద్యార్థి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు ,చివర్లో ఈ విద్యా సవత్సరం లో విద్యార్థులు సాధించిన ప్రగతికి సంబందించిన హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ ప్రతీ విద్యార్థికి వారి తల్లి, దండ్రులు ఎదుటన అందచేశారు. ఈ సమావేశానికి ఎస్.ఎం. సి కమిటీ చైర్మన్, మెంబర్స్ మరియు గామ పెద్దలు హాజరైయ్యారు.

## ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూములను జప్తు చేయాలి

- జీకే వీధి మండల పేసా కమిటీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి కొర్ర బలరాం, మాదిరి చంటిబాబు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 25**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ భూములను అధికారులు వెంటనే జప్తు చేయాలని గూడెం కొత్త వీధి మండల పేసా కమిటీ అధ్యక్షులు కొర్ర బలరాం, ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు డిమాండ్ చేశారు. మండలంలో ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురి అవుతున్న అధికారుల నుండి సరైన స్పందన రావటం లేదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆక్రమణకు గురి అయిన స్థలాలను వెంటనే స్వాధీనం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. మండల పేసా కమిటీ తరఫున ఏప్రిల్ 24వ తేదీన రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగిందని కానీ ఇప్పటివరకు ఎంతవరకు స్పందించారనే విషయాన్ని అధికారులు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంతో పాటు అన్ని పంచాయతీల పరిధిలో కూడా ప్రభుత్వ భూములు ఆక్రమించబడుతున్నాయని వీటిని గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే ఆర్ వి నగర్ లో ఆర్ అండ్ బి రోడ్డుకు అనుకొని ఉన్న ఫారెస్ట్ భూములు కూడా ఆక్రమణకు గురవుతున్నాయని అధికారులు చూడనట్లు చూచి వదిలేస్తున్నారని ఆవేద వ్యక్తం చేశారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ స్థలాలను గుర్తించి జప్తు చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు సీతంపేటలో పి.జి.ఆర్.ఎస్

**కురుపాం /పార్వతీపురం, మే 25 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను సోమవారం సీతంపేటలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీతంపేట ఐటిడిఏ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ సోమవారం సీతంపేటలో జరిగే పిజిఆర్ఎస్ లో పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

## గౌరవ సభను...కౌరవసభగా మార్చేశారు...!



- ప్రజా సమస్యలను గాలికొదిలేశారు
- మున్సిపల్ పాలనపై కూటమి, వైసీపీ కి చిత్తశుద్ధి లేదు..
- కౌన్సిల్ సమావేశంలోకి పోలీసులా...?
- అవగాహన లేని నాయకులతో అప్రతిష్టపాలు
- పురపాలనను చక్కదిద్దాలన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ..

**కురుపాం / పార్వతీపురం:**పెన్ పవర్, మే -25. పార్వతీపురం కూటమి, వైసిపి నాయకులు అతి పవిత్రమైన మున్సిపల్ కౌన్సిల్ గౌరవ సభను కౌరవ సభగా మార్చేసారని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఓ బి సి పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, జిల్లా నాయకులు కోలా కిరణ్ కుమార్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకర్రావు, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన పార్వతీపురం మున్సిపాలిటీలో జరిగిన బడ్జెట్ సమావేశంలో కూటమి, వైసిపి నాయకుల తీరు చూస్తే అది గౌరవ సభ...? లేక కౌరవ సభ...? అనే అనుమానం కలిగింది అన్నారు. పార్వతీపురం మున్సిపల్ చరిత్రలో పోలీస్ అధికారులు కౌన్సిల్ సమావేశం జరుగుతున్న సమయంలో కౌన్సిల్ సమావేశంలోకి రావడం బహుశా ఇదే ప్రథమం అన్నారు. కౌన్సిల్ అనుమతి లేకుండా ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు, కౌన్సిల్ అంగీకారము తెలిపిన వ్యక్తులు మాత్రమే సభలోకి ప్రవేశం ఉంటుందన్నారు. అటువంటిది కౌన్సిల్ సమావేశపు హాలు లోకి పోలీసులు, కార్యాలయంలోకి మరి కొంతమంది వ్యక్తులు రావటం, సభలో గందరగోళం సృష్టించడం పార్వతీపురం మున్సిపాలిటీకి ఆరోగ్యకరమైన పరిస్థితులు కావన్నారు. వ్యక్తిగత పార్టీ పరమైన కక్షలతో గౌరవ సభను రోడ్డుకీడ్చారన్నారు. ప్రజా సమస్యలను చర్చించి వాటి పరిష్కారానికి పలు తీర్మానాలు చేయాల్సిన విలువైన సమయాన్ని వృధా చేశారన్నారు. అవగాహన లేని నాయకులు సభను అప్రతిష్ట పాలు చేశారని ఆరోపించారు. ఇప్పటికే పార్వతీపురం మున్సిపల్ ప్రజలు తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, కాలువలు, మురుగు, దోమలు తదితర సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా గొడవలకు దిగి సభా సమయాన్ని వృధా చేశారన్నారు. ఇటు వైసిపి అటు కూటమి పాలకులు ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు తమ అమూల్యమైన ఓట్లు వేసి తమ సమస్యను పరిష్కరిస్తారని కౌన్సిల్ కు పంపించారన్న విషయాన్ని పాలకులు గుర్తు ఎరగాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్, పాలకులు స్పందించి పుర పాలనను చక్కదిద్దాలని కోరారు.

## రేషన్ వెహికిల్స్ జీవోను రద్దు చేయాలి శాంతియుతంగా నిరసన ర్యాలీ






- ఎం.డి.యు డ్రైవర్స్ హెల్పర్స్ అసోసియేషన్ నిరసన ర్యాలీలో పాల్గొన్న కె.కె రాజు
- రాజకీయ కుట్రకోణంలో రేషన్ వెహికిల్స్
- జీవో ను రద్దు.
- చంద్రబాబు నాయుడువన్ని డైవర్షన్ పాలిటిక్స్.

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మే 25** :ప్రజా పంపిణీ వ్యవస్థ వాహనాల ద్వారానే నిత్యవసర వస్తువులును సరఫరా చేయాలని ఎం.డి.యు వాహన డ్రైవర్లకు ఉపాధి కల్పించా లని కోరుతూ జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్, ఎల్ఐసి బిల్డింగ్ మీదగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ఎం.డి.యు డ్రైవర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ జరిగింది.ఈ నిరసన ర్యాలీలో వైస్సార్సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కె.కె రాజు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ , తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మొల్లి అప్పా రావు ,సీనియర్ నాయకు లు తదితరులు పాల్గొని పార్టీ తరుపున సంఘీభావం తెలిపా రు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ డిపోల వద్ద లైన్లో గంటల తరబడి నిల్చొ ని నానా ఇబ్బందులు పడి రేషన్ తీసుకుంటు న్న పేదప్రజలకు వైస్సార్సీపీ ప్రభుత్వం ఆధ్వ ర్యంలో ఆనాటి ముఖ్యమంత్రి వై.యస్.జగన్మో హన్ రెడ్డి ఇంటివద్దకే రేషన్ అందించాలని ఉద్దే శంతో ఒక కొత్త వ్యవస్థ రూపొందించి 20వేల కుటుంబా లకు ఉపాధి చేకూరచడంతో పాటు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయటం జరిగింది.ఈ వ్యవస్థ ఎంత సమర్ధవంతంగా పని చేసిందంటే మన దేశంలో మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అమలు చేయటానికి ముందుకు వస్తున్న సమయంలో ఈ వ్యవస్థ ద్వారా శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారికి మంచి పేరు వస్తుందని కేవలం రాజకీయ కుట్ర కోణంలో ఈ వ్యవస్థను రద్దు చేసారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు,వాగ్దానాలు నెరవేర్చలేకపో యారూ. ప్రజలు కూటమి ప్రభుత్వంను ప్రజకు గుర్తుకు వస్తుంది కాబట్టి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు చేసిన ఏమంచి పని ప్రజకు గుర్తుండ కూడదనే ఒక కుట్రకోణంలో 20 వేలు కుటుం బాలను రోడ్డున పడేసే విదంగా రేషన్ వెహికిల్స్ %+ూ%ను రద్దు చేయడం జరిగింది అన్నారు.ఈ వ్యవస్థ రద్దు చేయడం ద్వారా 20వేలు ఎం.డి. యు ఆపరేటర్స్ కుటుంబాలతో పాటు 1కోటి 50లక్షలు లబ్దిదారులు ఇబ్బందులుకు గురువు తారని కాబట్టి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఈ జీ.వో ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.చంద్రబాబు నాయుడు వి అన్ని కూడా డైవర్సిన్ పాలిటిక్స్ అని ఎవరు మంచి చేసిన ఆయనకు నచ్చదని కనీసం ఆయ న మంచి చేయక పోగా పచ్చాతాపం కూడా లే కుండా జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన మంచి వ్యవస్థలను రద్దు చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆపరేటర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్.బి సతీష్. ఫరూక్,స్వామి, ప్రసన్న,గోపి,జగన్నాధం,ఎం.డి.యు ఆపరేటర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండపేట గ్రామాన్ని సందర్శించిన మండల బీజేపీ అధ్యక్షుడు కాకురు శేఖర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 25**:అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పరిధిలోని యు.చీడిపాలెం పంచాయతీకి చెందిన మారుమూల గ్రామం మండపల్లిని జీకే వీధి మండల బీజేపీ అధ్యక్షుడు కాకురు శేఖర్ సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించిన ఆయన,కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, సూర్య ఘర్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన,మాతృవందన యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ద్వారా గిరిజనులకు కేంద్రం మద్దతు అందిస్తోందని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని శేఖర్ కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,తమ గ్రామంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద తారు రోడ్డు నిర్మాణం జరగడం, జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి పథకం శాంక్షన్ కావడం కేంద్ర ప్రభుత్వ సహాయంతో సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు ఎం. రామ్ కిరణ్ కుమార్, మండపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎం.డి.యు విధానాన్ని రద్దు ను విరమించుకోవాలి....

- ఎ.ఐ.టి.యు.సి జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్వీ.ఎస్ .కుమార్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే,25** :రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే వాహనాలు ఎండియు విధానాన్ని రద్దు చేయడం ద్వారా 20 వేల కుటుంబాలు రోడ్డున పడతాయని కాబట్టి ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉంటే, కేరళ రాష్ట్రం వలే పేద ప్రజలకు 16 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయొచ్చన్నారు. అంతేగాని గత ప్రభుత్వంలో నియమించారు కాబట్టి వారిని తొలగించాలని కక్ష సాధింపు చర్యలు కరెక్ట్ కాదని హితవు పలికారు. గత ప్రభుత్వం రేషన్ డీలర్లను కొనసాగిస్తూనే ఎండియు విధానాన్ని అమలు చేసిందని గుర్తు చేశారు. కాబట్టి అదే విధంగా ఇప్పుడు రేషన్ డీలర్లతో పాటు ఎండియు విధానం కూడా అమలు చేయవచ్చన్నారు. ప్రభుత్వం అకస్మాత్తుగా ఇంటింటి రేషన్ పంపిణీ విధానం రద్దు చేయడం వలన ఎండియులు వందల మంది హెల్పర్లు సుమారు 20 వేల మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2027 వరకు రాష్ట్ర ప్రభుత్వంతో వీరికి అగ్రిమెంట్ ఉన్నదని గుర్తు చేశారు. ఇప్పటికీ వాహనాలపై వీరు ఈఎంఐలు కడుతున్నారని, ఈఎంఐలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎండియులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఎఐటియుసి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.

# మహిళల ఆత్మాభిమానాన్ని తుంచుతున్న చంద్రబాబు

- ఆపరేషన్ సింధూర్ పేరిట ఆంధ్రప్రదేశ్ ను చంద్రబాబు నుండి కాపాడుకోవాలి.
- రేషన్ వాహనాలు తొలగింపు దుర్మార్గం
- ఎండియు ర్యాలీలో ధ్వజమెత్తిన వాసుపల్లి గణేష్ కుమార్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 25.** :ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్ ఉగ్రవాదులను అణిచివేసిన ఆపరేషన్ సింధూర్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్లో మహిళలను ఆత్మ అభిమానం దెబ్బతీస్తున్న చంద్రబాబు అరాచక పాలన పై ఆపరేషన్ సింధూర్ పేరిట ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఆదివారం ఉదయం విశాఖ జిల్లా ఎండియు ఆపరేటర్స్ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, కేకే రాజు తో పాటు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో తీసుకున్న సంచలనాత్మక నిర్ణయాల్లో ఇంటింటికి రేషన్ అందజేయడం ఒకటన్నారు. కోటి యాభై లక్షల మంది రేషన్ కార్డుదారులకు లబ్ధి చేకూరేలా ఇంటింటికి రేషన్ అందించేందుకు 9500 వాహనాలకు సబ్సిడీ ద్వారా కేవలం నాలుగు లక్షలకే అందించి 18500 మందికి ఉపాధి కల్పించారన్నారు. మహిళలు రేషన్ దుకాణాలు వద్ద గంటల తరబడి వేచి చూడకుండా వారి ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా వాహనాల ద్వారా నాణ్యమైన రేషన్ ను అవినీతి రహితంగా అందించారన్నా రు. ఇది చూసి ఓర్వలేని చంద్రబాబు అధికారం లోకి రాగానే జగన్ చేసిన మంచి కనిపించకుం డా వాహనాలను, ఉద్యోగులను తొలగించే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ శాఖ పవన్ కళ్యాణ్ ఆధీనంలో ఉండి కూడా నోరు మెదపకపోవడం సిగ్గుచేటు అన్నారు. బీసీ మహిళలకు ఇచ్చిన హామీలు గాలికివదిలేసారు అన్నారు. ఉచిత బస్సులు, ఆడపిల్లకి పెళ్ళికి లక్ష రూపాయలు, నీకు 15000.. నీకు 15000 వేలు అంటూ అమ్మ ఒడి మహిళలకు పంగనా మా పెట్టారన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయలేని చేతకాని చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మంచి పనులు తొలగించాలనుకోవడం దుర్మార్గమన్నారు. అధికారం చేపట్టి సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజల రక్తం మరుగుతోందని, ఇప్పటికే%ఎ% జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న గ్రాఫ్ చూసి భయపడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు, జగన్మోహన్ రెడ్డి అందించిన సుపరిపాలన తొలగిస్తే తగిన మూల్యం తప్ప దని వాసుపల్లి గణేష్ కుమార్ హెచ్చరించారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో ఎండియు ఆపరే టర్స్ పాల్గొని నినాదాలు చేశారు.

జగన్ గ్రాఫ్ కి చంద్రబాబు భయపడుతున్నారు

జగన్మోహన్ రెడ్డికి ప్రజల నుండి పెరుగుతున్న ఆదరణ గ్రాఫ్ కి చంద్రబాబు బెంబేలెత్తిపోతున్నా దన్నారు. ఎండీయూలు చేస్తున్న న్యాయపోరా టాన్ని అణిచివేయాలని, ర్యాలీలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వాహనాలు అధిక సంఖ్యలో పాల్గొనకుండా అనుమతులు ఇవ్వకపోవడం అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. కేవలం నాలుగైదు వాహనాలు మాత్రమే ర్యాలీలో పాల్గొని త్వరగా నిరసన ముగిసేలా చేయడం ప్రజాస్వామ్య గొంతు నొక్కడమే అన్నారు. రాజ్యాంగం ప్రజలకు ఇచ్చే హక్కు హరించడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ఏదేమైనా ప్రజల పక్షాన, మహిళలకు అండగా ఎండియుల న్యాయ పోరాటానికి వైసిపి పోరాటం చేస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు

## మండపల్లి గ్రామాన్ని సందర్శించిన మండల బీజేపీ అధ్యక్షుడు కాకురు శేఖర్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 25:**అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పరిధిలోని యు.చీడిపాలెం పంచాయతీకి చెందిన మారుమూల గ్రామం మండపల్లిని జీకే వీధి మండల బీజేపీ అధ్యక్షుడు కాకురు శేఖర్ సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించిన ఆయన,కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, సూర్య ఘర్, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన,మాతృవందన యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల ద్వారా గిరిజనులకు కేంద్రం మద్దతు అందిస్తోందని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని శేఖర్ కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ,తమ గ్రామంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద తారు రోడ్డు నిర్మాణం జరగడం, జల్ జీవన్ మిషన్ ద్వారా నీటి పథకం శాంక్షన్ కావడం కేంద్ర ప్రభుత్వ సహాయంతో సాధ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు ఎం. రామ్ కిరణ్ కుమార్, మండపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## రహమాన్ దంపతులు నాటి నుండి నేటి వరకు

- ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని నేటి ఆత్మీయ సమ్మేళనమే నిదర్శనమని
- అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టకూడదు,
- డాక్టర్ రహమాన్,షిరీన్ రహమాన్ దంపతుల 75 వసంతాల వేడుకలో ఎమ్మెల్యే వంశీ







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, మే 25** :అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టరాదని ప్రగతి పనులు రాజకీయాలకు అతీతంగా చేయ గలిగి ఉండాలని అప్పుడే ఆ నాయకుని జీవితం సార్ధకత అవుతుందని ఆ కోవకు చెందిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ ధన్యులని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనస భ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మెయిన్ రోడ్లోని శ్రీ ఆంజనే యస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న క్రాంతి పిక్చర్స్ కన్వెన్షన్ హాల్లో వుడా మాజీ చైర్మన్ డాక్టర్ రహమాన్, షిరీన్ రహమాన్ దంపతుల 75 వసంతాల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేయడంలో రహమాన్ తనకు తానే సాటి అనిపించుకున్నారని కొనియాడారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా డాక్టర్ షిరీన్ రహమాన్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి విశేష ప్రజాభిమానాన్ని చూరగొన్నారని ఆ దంపతులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయా రని అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సంఘట నలు, దుర్ఘటనల సమ్మేళనమే రాజకీయమని ఈ రెండు సంఘటన వల్ల ఎంతో మంది నాయ కులు ఉన్నతమైన పదవులు అలంకరించాలని అన్నారు. రహమాన్ కు ఎమ్మెల్యే టికెట్ రావడం వెనుక తాము పడ్డ శ్రమను పక్కన పెడితే దివం గత ఎన్టీ రామారావు రహమాన్ ను ఈ స్థాయికి తెచ్చారని చెప్పారు. రాజకీయాల్లో డబ్బు సం పాదన ముఖ్యం కాదని నిజాయితీగా పనిచేసి నప్పుడే ప్రజల ఆదరణ చూరగొనగలరని ఆ కోపకు చెందిన రహమాన్ దంపతులు నాటి నుండి నేటి వరకు ప్రజల హృదయాల్లో నిలిచి పోయారని ఇందుకు నేటి ఆత్మీయ సమ్మేళనమే నిదర్శనమని అన్నారు.ఉడా మాజీ చైర్మన్, మా జీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ మాట్లా డుతూ రాజకీయాల్లో ఎన్ని మెట్లు ఎక్కామన్నది ప్రక్కన పెడితే ఎంతవరకు నేతల మనసులకు దగ్గరయ్యామన్నది ముఖ్య మన్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని పేర్కొన్నా రు. చైతన్య స్రవంతి అధ్యక్షు రాలు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇన్ని కార్యక్ర మాలు చేపట్టామంటే అది ప్రజల సహకారమే నని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు యువత మాజీ అధ్యక్షులు నార్నె నరసింహారావు, లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి. రమణమూర్తి కూటమి పార్టీల నాయకులు డబ్ల్యూ. భాస్కరరా వు, అత్తిలి శంకర్రావు, గొలగాని రవీశ్వరరావు, కృష్ణారెడ్డి, విన్నర్ ఎంటర్ప్రైజెస్ ఎండి ఫర్హాన్, డి.భారతి, అబ్దుల్ చిన్న రహమాన్,మున్నం బాలాజీ,కె. ఎం. రసూల్, బొడ్డేటి అప్పారావు, విజయ,రుకియాభాను, హెూటల్ బుదిల్ పార్క్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, ముస్లిం ప్రతినిధులు డాక్టర్ రహమాన్ దంపతులను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

## వాసుపల్లి చొరవతో బాధితురాలికి మోక్షం...

- 41వార్డులో కూటమినేతల దళారి వ్యవస్థ ను నిర్మూలించండి!
- వాసుపల్లి తో ఉద్యోగ సిఫార్స్ లెటర్ అందించిన కార్పొరేటర్ పూర్ణిమ, శ్రీధర్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 25** :జీవీఎంసీ పరిధి 41 వ వార్డులో ఓ పేద మహిళ బాధితురాలకు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్లు అండగా నిలిచి మోక్షం కల్పించారు. ఈ మేరకు బాధితురాలు విస్సారపు నాగమణికి జీవీఎంసీలో ఉద్యోగం కల్పిస్తూ ఇచ్చిన సిఫార్స్ లెటర్ ను మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా జ్ఞానాపురం కార్పొరేట ర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ కార్యాలయంలో ఆదివారం ఉదయం అందజేశారు, మాజీ ఎమ్మె ల్యే వాసుపల్లి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో 2022 జూన్ 11వ తేదీ న జ్ఞానాపురం జేఎన్ఎన్యూఆర్ఎం కాలనీలో విద్యుత్ షాక్ తో విస్సారపు నాగమణి 8 ఏళ్ల కుమారుడు చైత న్య మృతి చెందారు. కాగా అప్పటినుండి కార్పొ రేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ వారికి అండగా నిలిచారు. ఈపీడీసీఎల్ సంస్థ ద్వారా బాధితు లకు రూ. 5లక్షల రూపాయలను ఆనాడు అందజేయడం జరిగిందన్నారు. అలాగే బాధితు రాలు నాగమణికి జీవీఎంసీలో ఉద్యోగం కల్పిం చడానికి కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ చేసిన కృషి కొనియాడారు. ప్రమాదవశాత్తు జరిగిన విపత్తుల్లో బాధితులకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి మాత్రమే అన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం అందిస్తున్న రాక్షస పాలన ఏడాదిలోనే ప్రజలకు తేలిపో యిందని అన్నారు. చంద్రబాబు దుర్మార్గపు పాలన అన్ని వర్గాల ప్రజలను, ముఖ్యంగా మహిళలను అమలు కాని హామీలు ఇచ్చి మరోసారి చంద్రబాబు తన దుర్బుద్ధిని ప్రదర్శిం చుకున్నాడన్నారు. కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్ కుమార్ అన్ని విధాల సహకరించడం వలన పేదలకు సంక్షేమంతో పాటు వార్డులోసుమారు రూ. 11 కోట్ల పైగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ఆయన అందించిన సహాయ సహకారాల వలన బాధితురాలికి న్యాయం చేయగలిగామని వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వార్డులో అవినీతి తాండవిస్తోందని కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ ఆరోపించారు. పేదలు ఇళ్ల కట్టుకున్న, వారికి ప్రభుత్వ పనులు జరగాలన్న స్థానిక నేతలు లంచాలు లేనిదే పనిచేయడం లేదన్నారు. దళారి వ్యవస్థను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. వార్డులో డ్రైనేజీ, రోడ్లు, పలు అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని, తమ వార్డుకు జీవీఎంసీ అదనంగా నిధులు కేటాయించాలని కోరారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం అవినీతి రహితంగా పనిచేయడమే తమ లక్ష్యం అని కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు వేలంగిని రావు, కుమార్, శ్రీను, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ నాయకుడు సినిమా ఇండస్ట్రీ నుండి వస్తే మీ నాయకుడు ఫ్యాక్షన్ ఇండస్ట్రీ నుంచి వచ్చారని విమర్శించిన

ఎమ్మెల్యే విజయ్ కుమార్




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 25 :** సీతంపేటలో గల జనసేనపార్టీ నగర కార్యల యంలో జరిగిన ప్రెస్ మీట్ లో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లా డుతూ సినిమా ఇండస్ట్రీ అసోసియేషన్ ద్వారా వస్తే సమస్యలను పరిస్కరిస్తాం అని ఉప ము ఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారని, దీనిని వక్రీకరించి మాట్లాడటం కరెక్ట్ కాదని ఎలమం చిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ అన్నారు. సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ నాయకుడి పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని, తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు నువ్వు ఏం అభివృద్ధి చేశావని పేర్ని నానిని నిలదీశారు.మంత్రి గా ఉన్నప్పుడు సినీ పెద్దలందరిని బ్లాక్ మెయిల్ చేసి ఇండస్ట్రీని నిర్వీర్యం చేసారని నాని పై మండిపడ్డారు. గడి చిన ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆరోపించారు.తమ వెన్నెముక సినిమా ఇండస్ట్రీ అని సినిమా పరి శ్రమ అంటే చాలా అభిమానం అని అన్నారు. తమ నాయకుడు సినిమా ఇండస్ట్రీ నుండి వస్తె.. మీ నాయకుడు ఫ్యాక్షన్ ఇండస్ట్రీ నుంచి వచ్చారని విమర్శించారు. వ్యవస్థలను పెంచు కుంటూ పోయే పార్టీ మాది.. వ్యవస్థలను తుంచు కుంటూ పోయే పార్టీ మీది.అందుకే చిత్తుగా ఓడి ఇంటికే పరిమితం అయ్యారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమం లో విశాఖ సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, పెతకంశెట్టి శ్యామ్ పాల్గొన్నారు.

## కమలతోట విషజ్వరాలు తక్షణమే వైద్య శిబిరం నిర్వహించండి.





**అరకులోయ పెన్ పవర్ 25:**అరకులోయ మండలం మాదల పంచాయతీలో కమలతోట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనీ.సీఎం నాయకులు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..... కమలతోట గ్రామంలో నెలరోజుల నుండి విష జ్వరాలతో తలనొప్పి విరోసనతో తీవ్రంగా బాధపడుతున్నారనీ. నెలరోజుల నుండి విష జ్వరాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం అధికారులు స్పందన లేదనీ. గ్రామంలో ప్రజలందరూ చిన్న బిడ్డలతో సహా అనారోగ్యంతో బాధపడుతున్న ఇప్పటివరకు వైద్యం సదుపాయం అందుబాటులో లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు..గతంలో అనేకమంది మరణించారనీ. పంచాయతీ సచివాలయం సిబ్బందికి పంచాయతీ ప్రజాప్రతినిధులకు మా గ్రామంలో గత నెల రోజుల నుండి విష జ్వరాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న కనీసం పట్టించుకునే నాథుడు లేరని గ్రామస్తులు ఆదివారం సిపిఎం పార్టీ నాయకులను తెలిపారు. అనారోగ్య బాధపడుతున్న గ్రామస్తులు. 1కే చిట్టన్న 75 సంవత్సరాలు 2 వి కన్నయ్య 55 సంవత్సరాలు 3 మీ పొట్టమ్మ 50 సంవత్సరాలు 4 వి బుంజమ్మ 25 సంవత్సరాలు 5. కె లచ్చమ్మ 80 సంవత్సరాలు 6. కే బాలనఅన్న ఐదు సంవత్సరాలు 7. కే మత్తులమ్మ

5 సంవత్సరాలు 8. కే అఖిల 2

సంవత్సరాలు 9. జి గాయత్రి 5సంవత్సరాలు10. జి గౌతమి 4సంవత్సరాలు11. వి మచ్చ రాజు 4సంవత్సరాలు12 వి శ్రీదేవి 2సంవత్సరాలు 13. జి చిన్న మీ 32 సంవత్సరం 14 జి బోడమ్మ 60 సంవత్సరాలు 15. బి టింగన 80 సంవత్సరాలు 16. వి మహేష్ 20 సంవత్సరాలు17. వి సీతమ్మ 35 సంవత్సరాలు 18. వి వెన్నెల 3 సంవత్సరం 19. వి లక్ష్మి 25 సంవత్సరాలు 20.ఎస్ సింహాద్రిమ్మ 55 సంవత్సరాలు 21. ఎం అనిత 10 సంవత్సరాలు 22. ఏం లచ్చన్న 6 సంవత్సరం 23. సింహాద్రి 4 సంవత్సరాలు24. లక్ష్మి 30 సంవత్సరాలు 25 జి జ్యోతి 25 సంవత్సరాలు 26. జి నందిని 1సంవత్సరం 27. కే రాములమ్మ 35 సంవత్సరాలు 28. జి చిన్న 6 సంవత్సరాల పైన పేర్కొన్న పేర్లు గత నెల రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఇప్పటివరకు కూడా ప్రభుత్వ అధికారులు గ్రామానికి పరామర్శించిన సందర్భంలో లేవు అలాగే పంచాయతీ ప్రజా ప్రతినిధులు తెలియజేసిన స్పందన లేకుండా పోయిందని మా ఆరోగ్యం పట్ల ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్తులు వాపోయారు.సరైన వైద్యం అందక సతమతమవుతున్నామని మాకు మెరుగైన వైద్యం అందించి మా ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.. సిపిఎం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ అరకు మండలం మాదల పంచాయతీలో గల చివరి గ్రామం ఒరిస్సా ఆంధ్ర సరిహద్దు గ్రామంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పి రామన్న డిమాండ్ చేశారు. మెడికల్ క్యాంపు ఏర్పాట్లు చేసి ఆరోగ్యం కాపాడాలని. మంచినీరు సదుపాయం కల్పించాలని పెద్ద గడ్డను బురద నీరు తాగడం వలన విష జ్వరాలు బారిన పడ్డామని మహిళలు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్యాన్ని కాపాడాలని మంచినీరు సదుపాయం కల్పించాలని సిపిఎం పార్టీ నాయకుడు రామారావు డిమాండ్ చేశారు.

## లంబసింగి లో శ్రీ రాకాసమ్మ జాతర మహెూత్సవం పోస్టర్ విడుదల.



**చింతపల్లి పెన్ పవర్ మే 25:-** ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి గ్రామంలో శ్రీ రాకాశమ్మ జాతర మహెూత్సవం జూన్ 1 తేది నుండి 3తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు ప్రకటించారు. ఈ సందర్భంగా జాతర మహెూత్సవం పోస్టర్ను జాతర ఉత్సవ కమిటీవిడుదల చేశారు. ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, రాకాశమ్మఅమ్మవారిదర్శనంచేసుకోవాలని కోరారు.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం, జాతర నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థంఆలయప్రాంగణంలో ప్రత్యేక పూజలు, దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్ సౌకర్యాలు మరియు ఇతర అవసరమైన సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు. ఈ జాతరలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామపెద్దలుతెలియజేశారు. రాకాశమ్మ అమ్మవారి జాతర లంబసింగి గ్రామంలో సంప్రదాయ వైభవంతో జరుగుతూ, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.ఈమహెూత్సవంలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని గ్రామ పెద్దలు భక్తులను ఆహ్వానించారు.ఈ జాతర సందర్భంగా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి సంగీత కచేరీలు, కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు.

# మొక్కలు నాటండి చెట్లను కాపాడండి

- పర్యావరణ హితంగా జీవించాలి
- పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత
- ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు
- లెఫ్టినెంట్ కల్నల్ నీరజ్ కుమార్, కమాండింగ్ ఆఫీసర్, 13ఆంధ్రా ఎన్సిసి బెటాలియన్ , విశాఖపట్నం.






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 25 :**ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అని 13 ఆంధ్రా ఎన్సిసి బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ పిలుపుని చ్చారు. ఆదివారం సాయంత్రం రుషికొండ లోని గాయత్రి కాలేజీలో మూడవ బెటాలియన్ ఎన్సిసి పది రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో నేతృత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. ఎన్సిసి శిక్షణా కార్యక్రమాలతో పాటు పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అనే అంశా న్ని తమ క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్నామ న్నారు. మొక్కలు నాటండి చెట్లను కాపాడండి అని కోరుతూ దేశీయ విత్తనాలు, ఔషధ గుణాలున్న చెట్ల విత్తనాలు, పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లు, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లకు సంబంధించిన విత్తనాలు తమ క్యాడేట్స్ తో సేకరించి గ్రీన్ క్లైమేట్ టీం తో కలిసి విత్తన బంతులు తయారు చేస్తున్నామ న్నారు. జీవరాశితో కలకలలాడుతూ ఉన్న గోళం ఇంకొకటి లేదన్నారు. మన భూగోళం మీద ఉన్న జీవరాశిని కాపాడుకునే బాధ్యత మనదే అన్నారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తమ కృడెట్లు పర్యావరణ పరిరక్షణ కోసం చేయవలసిన కార్యక్రమాలు మీద అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు

ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు, క్యాడెట్స్, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం మాట్లాడారు.

# సేంద్రియ మామిడి పండ్ల మేళా మంచి స్పందన

- విశాలాక్షి నగర్ బీవీకే కళాశాలలో రెండు విడతలుగా మేళా
- మామిడి పండ్ల రకాల పేర్లు చూసి మంత్రముగ్ధులైన ప్రజలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, మే 25**





ఈ నెల 24, 25 తేదీ లలో రెండో పర్యాయం నిర్వహించిన సేంద్రియ మామిడి పండ్ల మేళా విజయవంతమైంది. విశాఖపట్నం విశాలాక్షీ నగర్ లోని బివికె కళాశాలలో నిర్వహించనున్నట్టు గో ఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం నిర్వహించిన మేళాను విశేషంగా ఆదరించిన విశాఖ వాసులకు సంఘం కార్యదర్శి చవ్వాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు. రెండు విడతలుగా నిర్వహించిన ఈ మేళ ఆదివారం రాత్రి ముగిసింది. ఈ మేళా నగరవాసులు, అరుదైన మామిడి రకాలను సేంద్రీయ పద్ధతుల్లో పండించి తీసుకువచ్చిన రైతుల సహకారంతో విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. ఇంత జయప్రదంగా ఆరోగ్యకరమైన మామిడి పండ్ల మేళాకు సహకారం అందించిన వారిందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అరుదైన మామిడి రకాలు ఈ మేళా ద్వారా నగరవాసులకు పరిచయమయ్యాయని, ఇవన్నీ రసాయనాలు లేకుండా సేంద్రియంగా పండించినవని తెలిపారు.

మన దేశంలో అనేక రకాల దేశీయ మామిడి కాయలు ఉన్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని విశాఖ వాసులు వాటిని బాగా ఆదరిస్తున్నారని మేళాలో పలు రకాల మామిడిపళ్ళను అందించిన సేంద్రియ రైతు పేరి రామకృష్ణమూర్తి పేర్కొన్నారు. పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో విశాఖపట్నం కొనుగోలు చేసి రుచి చూశారని తెలిపారు. విశాఖవాసులు అందించిన సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేంద్రీయ పంటలను ఈ రకమైన సంతల ద్వారా విశాఖ వాసుల ముందు ఉంచుతామని నిర్వాహకులు తెలిపారు.

# డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజుకి అభినందనలు తెలిపిన బిజెపి నేతలు



**గాజువాక :పెన్ పవర్ ,మే 25** విశాఖ నూతన డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజుని పెదగంట్యాడ గొద్దువానిపాలెం ఆయన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ తనకి అత్యంత సన్నిహితుడైన గోవింద్ రాజుకి డిప్యూటీ మేయర్ పదవి రావడం పట్ల ఆనందం వ్యక్తంచేస్తున్నానని అన్నారు. కూటమి ప్రభుత్వంలో విశాఖ డిప్యూటీ మేయర్ గా గాజువాక నియోజకవర్గం 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డికి అవకాశం కల్పించిన డిసియం పవన్ కళ్యాణ్ కి సియం చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విశాఖ నగరానికి స్మార్ట్ సిటీగా, ఫాస్ట్ గ్రౌత్ సిటీగా ఎంపిక చేసి, వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. అభినందనలు తెలిపిన వారిలో బిజేపి జిల్లా కార్యదర్శి బొండా యల్లాజీరావు,మీడియా పేనలిస్టు గూటూరు శంకరరావు , ఉత్తరాంధ్ర ఇంచార్జి ములకలపల్లి ప్రకాష్, కోకన్వీనర్ సోంబాబు , పేర్ల సత్యారావు , పేర్ల అప్పారావు,అప్పలరాజు, ముసలయ్య, వరలక్ష్మి,వెంకట్రావు ,శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 13 వ వార్డులో ఆగని అనాదికార ఆలయ నిర్మాణాలు





## కూటమిలో మేము భాగమే ఆలయం మేము నిర్మించుకుంటాం బిజెపి నాయకులు

## అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య తలలు పట్టుకుంటున్న సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం 25:** తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు అరిలోవ కాలనీ లాస్ట్ బస్టాప్ దరి ప్రభుత్వ భూమిలో అనధికారకంగా నిర్మిస్తున్న జగన్నాథ స్వామి గుడి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా అదే ప్రాంతంలో శ్రీ కన్యకా పరమేశ్వర ఆలయ నిర్మాణ పనులను ఆదివారం చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న సచివాలయ ప్లానింగ్ ఇన్చార్జి సెక్రటరీ చంద్రశేఖర్ జరుగుతున్న పనులను అడ్డుకున్నారు. జగనన్న స్వామి గుడి పనులను ఆపితే కన్యకా పరమేశ్వరి గుడి పనులను ఆపివేస్తామని, కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా ఉందన్న సంగతి మర్చిపోకూడదని మేము కూటమిలో ఉన్నాము ఆలయాన్ని మేము నిర్మించుకుంటాం అంటూ కూటమి నాయకులు,ఆరిలోవ ఆర్యవైశ్య వర్ధక సంఘాలు డిమాండ్ చేశాయి. ఆలయ నిర్మాణ పనులు చేపట్టకూడదు అంటే జగన్నాథ స్వామి గుడి కి నిర్మాణ పనులనుకుడా ఆపాలని ప్లానింగ్ సెక్రటరీని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భర్త కెల్లా సత్యనారాయణ జగన్నాథ స్వామి గుడి నిర్మాణ పనులకు అడ్డు పడవద్దని, మహానాడు ముగిసిన తరువాత ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు తీసుకుని వెళ్తానని ఆలయం నిర్మించుకునేందుకు తన వంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా అదే ప్రాంతంలో రంజాన్ సమయంలో అదే ప్రాంతంలో ముస్లింలు ప్రార్థనలు నిర్వహించుకునే సమయంలో అక్కడ ఉన్న పవిత్ర జెండా జెండాను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించడం జరిగింది. ఇప్పుడు అదే స్థలంలో తమకు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని ముస్లింలు కార్పొరేటర్ను కోరారు. వార్డులో ప్రభుత్వ స్థలాలను గుర్తించిన స్థానికులు కొందరు గుడులు,అక్రమ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎటువంటి చర్యలు అధికారులు చేపట్టకపోవడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో అధికారులు తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. రానున రోజుల్లో ప్రజా అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ భూములు కూడా కరువవుతాయని ఉన్న స్థలాలను ప్రభుత్వం స్వాధీనపరుచుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులకు అధికారులకు అక్రమ నిర్మాణదారులకు ఎటు చెప్పలేక అధికారులకు స్పందించకపోవడం ప్రజా ప్రతినిధుల ఆదేశాలను ఆచరించలేక ప్రజల అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక మధ్య వారు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని హెచ్చరిక బోర్డులు పెట్టి ప్రభుత్వ భూములను స్వాధీన పరుచుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వర్గపోరుతో సొంతపార్టీ నేతల చేతుల్లో టీడీపీ కార్యకర్తల హత్య

- పత్రికాముఖంగా ధ్రువీకరించిన జిల్లా ఎస్పీ
- టీడీపీకి చెందిన వారే ఈ హత్యకు కారణమని బంధువులే చెబుతున్నారు
- కానీ కుట్రపూరితంగా ఎఫ్ఐఆర్‌లో వైయస్ఆర్‌సీపీ నేతల పేర్లు
- మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు
- గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు
- ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాలతోనే అక్రమ కేసు బనాయింపు
- టీడీపీ వర్గపోరు వల్లే హత్యలంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతిలో కథనాలు
- సంబంధం లేని ఘటనకు వైయస్ఆర్‌సీపీకి అంటగట్టే యత్నం
- ఎమ్మెల్యే చెప్పారని తప్పు చేసిన పోలీసులు మూల్యం చెల్లించుకోక తప్పదు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక



**గుంటూరు: పెన్ పవర్, మే 25** పల్నాడుజిల్లా గుండ్లపాడుకు చెందిన టీడీపీ కార్యకర్తలను సొంతపార్టీ వారే ఆదిపత్య పోరు కారణంగా దారుణంగా హతమారుస్తే, ఆ కేసును వైయస్ఆర్సీపీ నేతలపై బనాయించడం దుర్మార్గమని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టీడీపీ ఎమ్మెల్యకే జూలకంటి బ్రహ్మారెడ్డి చెప్పారని పోలీసులు వైయస్సార్‌సీపీ నేతలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వెంకట్రామిరెడ్డిలపై కేసు నమోదు చేయడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలతో పాటు, మృతుల బంధువులు సైతం టీడీపీలోని ప్రత్యర్థివర్గం వారే ఈ హత్యలు చేశారంటూ స్పష్టం చేస్తున్నా, పోలీసులు మాత్రం రాజకీయ ఒత్తిళ్లతో ఇలాంటి తప్పుడు కేసులు బానాయించారని అన్నారు. దీనికి బాధ్యులైన పోలీసులు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

### ఇంకా ఆయనేమన్నారంటే..

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన ఇద్దరు టీడీపీ కార్యకర్తలు జెవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావులను సొంత పార్టీకి చెందిన మరో వర్గం వారే చంపేశారు. తెలంగాణలో ఒక ఫంక్షన్‌కి వెళ్లి వస్తుండగా బోదలవీడు వద్ద బైకుపై వెళ్తున్న వారిద్దర్నీ స్కార్పియో వాహనంతో ఢీకొట్టి చంపారు. గుండ్లపాడు టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగానే ఈ ఇద్దర్నీ దారుణంగా చంపేశారని స్వయంగా జిల్లా ఎస్పీనే మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తెలుగుదేశం కర పత్రికలు ఆంధ్రజ్యోతి, ఈనాడు సహా ఇది అన్ని పత్రికల్లో కూడా వచ్చింది. తోట వెంకట్రామయ్య, తోట గురవయ్య సోదరులతోపాటు జెలిశెట్టి శ్రీనివాసరావు వర్గం వారిని చంపేసిందని కూడా రాశారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆధిపత్యపోరు కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా ఈ హత్యలు జరిగాయని ఆ పత్రికలే రాశాయి. అత్యంత సమస్యాత్మక ప్రాంతం అని తెలిసినా పటిష్ట నిఘా వేయడంలో పోలీసుల వైఫల్యం కారణంగానే ఈ హత్యలు జరిగినట్టు ఈనాడు పత్రిక రాసింది. జిల్లా ఎస్పీతోసహా అన్ని ప్రధాన పత్రికల్లోనూ హత్యకు ఆధిపత్యపోరే కారణమని రాసినా, నిందితులతో వైయస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేకపోయినా పోలీసులు మాత్రం ఎఫ్ఐఆర్‌లో విచిత్రంగా వైయస్ఆర్‌సీపీ నేతల పేర్లను రాయడం చూస్తుంటే పోలీస్ వ్యవస్థ ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతోంది. ఈ హత్యలకు వైయస్సార్‌సీపీ నాయకులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కారణమంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేయడం టీడీపీ కుట్ర.

### హంతకులు వదిలిన వాహనంపై టీడీపీ ఎమ్మెల్యే పేరు

హత్య అనంతరం నిందితులు స్కార్పియో వాహనాన్ని అక్కడే వదిలిపారిపోయారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న స్కార్పియో వాహనం పసుపు రంగులో జేబీఆర్ అంటూ స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పేరు కూడా ఉంది. మృతుల కుటుంబ సభ్యులు జెలిశెట్టి ఆంజనేయులు సైతం మా పార్టీ వారే హత్య చేశారని చెప్పినా వైయస్సార్‌సీపీ నాయకుల మీద కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమో పోలీసులు ఆలోచించుకోవాలి. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ప్రోద్భలంతో తప్పుడు కేసులు నమోదు చేస్తున్న పోలీసులు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోకతప్పదు. రాష్ట్రంలో ఏ దుర్ఘటన జరిగినా దానికి వైయస్ జగన్, వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే కారణంగా చూపించాలని ఫిక్స్ అయిపోయారు. తప్పుడు కేసులు, అసత్య కథనాలతో వేధిస్తున్నారు. మొన్నటికి మొన్న హరికృష్ణ అనే వైయస్ఆర్‌సీపీ కార్యకర్త మీద థర్డ్ డిగ్రీ ప్రయోగించి దారుణంగా వేధించారు. వైయస్సార్‌సీపీ నాయకుల మీద తప్పుడు కేసులు పెట్టడం, మా వారిని కొట్టడమే కూటమి ప్రభుత్వంలో పోలీసుల డ్యూటీ. అయితే ఇటీవల తప్పుడు కేసు పెట్టేందుకు ఒప్పుకోని కారణంగా డీఎస్పీగా మొదటిసారి పోస్టింగ్ మీద వచ్చిన జగదీశ్ అనే అధికారిని మూడు నెలల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసేశారు. ఇప్పటికీ ఆ పోస్టు ఖాళీగానే ఉంది. ఏం చెప్పినా కళ్లు మూసుకుని చేసే అలవాటున్న సత్తెనపల్లి డీఎస్పీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఈ గ్రామంలో ఫ్యాక్షన్ ను అరికట్టలేకపోయారు. గతంలో హత్యకావించబడిన టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యది కూడా ఈ గ్రామమే. ఆయన కొడుక్కి చంద్రబాబు ఈ మధ్యనే ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాడు. ప్రకాశం జిల్లాలో హత్యకావించబడిన వీరయ్య చౌదరి కేసులోనూ వైయస్ఆర్‌సీపీ నాయకులను ఇరికించడానికి చివరి వరకు ప్రయత్నించారు. ఈ రాష్ట్రంలో ఎస్పీల చేతుల్లోనూ ఏమీ లేదు. చంద్రబాబు, లోకేష్ ఆదేశాల మేరకే ఎవరైనా నడుచుకోవాల్సిందే. లేదంటే వారికి ట్రాన్స్‌ఫర్‌లు రావడం ఖాయం. వారి మాట వినకపోతే పోస్టింగులు కూడా ఉండవు. అయితే టీడీపీ భజన పత్రిక ఈనాడులో పదే పదే ఎస్పీ వైఫల్యం అంటూ వార్తలు రాస్తున్న విధానం చూస్తుంటే ఆయన్ను తప్పించాలని ఈనాడు కంకణం కట్టుకున్నట్టుగా కనిపిస్తోంది.

# దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**కావలి పెన్ పవర్ - మే 25**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆదివారం పట్టణంలోని దామిశెట్టి సుధీర్ నాయుడు నివాసానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తనకున్న అనుబంధాన్ని చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారని అలానే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని, రెడ్ క్రాస్ పరంగా కూడా వారి సేవలు నిరుపమానమని తెలిపారు.



పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# వైద్య రంగంలో ఉత్తమ వసతులతో కూడిన వైద్య సేవలు అందించడం కిమ్స్ హాస్పిటల్ కే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డ





**పెన్ పవర్ నెల్లూరు ప్రతినిధి మే 25**

ఈ 25 ఏళ్ల కాలంలో అనేక మైలు రాళ్లు అధిగమించి ఈ స్థాయికి చేరుకున్నారని వేమిరెడ్డి చెప్పారు. నగరంలోని కస్తూరి దేవి గార్డెన్స్ లో వైభవంగా నిర్వహించిన కిమ్స్ హాస్పిటల్ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేయగామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాజ్యసభ ఎంపీ బీద మస్తాన్ రావు, బొల్లినేని కృష్ణయ్య, శీనయ్య, భాస్కర్ రావ్ ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్ స్థాపించిన బొల్లినేని కుటుంబానికి నెల్లూరు కావడం గర్వంగా ఉందన్నారు. నెల్లూరు వ్యక్తి ఈ స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. కిమ్స్ తన సేవలను ఐదు రాష్ట్రాలకు విస్తరించిందని, ఇది గొప్ప విషయమన్నారు. ప్రజలకు తక్కువ ధరకే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. కిమ్స్ గురించి చెప్పేటప్పుడు డాక్టర్ శ్రీనివాసరాజు గురించి మాట్లాడుకోవాలన్నారు.



ఆయక కిమ్స్‌కు మాత్రమే కాదని, నెల్లూరు ప్రజల వ్యక్తి అని కొనియాడారు. కిమ్స్ హాస్పిటల్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని, దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూదేశంలోని ఐదు రాష్ట్రాల్లో వైద్య సేవలు అందిస్తూ లక్షలాదిమంది ప్రాణాలకు కాపాడుతున్న కిమ్స్ హాస్పిటల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కిమ్స్ హాస్పిటల్ విజయంలో కీలక పాత్ర పోషించిన హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అన్నదమ్ముల ఐకమత్యంతో ఇంతస్థాయికి చేరిందని వెల్లడించారు. ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించడం వల్లే ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగారన్నారు. నెల్లూరులో ఎన్నో గుండెలకు ప్రాణం పోసిన వ్యక్తి శ్రీనివాసరాజు అని, అలాంటి వ్యక్తులు ఎంతో మంది కిమ్స్‌లో ఉన్నారని, వారందరి కృషితో హాస్పిటల్ ఈ స్థాయికి ఎదిగిందన్నారు.

# గ్రామదేవతకు పాల పొంగళ్ళు సీతారాంపురం అంకాలమ్మ తల్లి




**సీతారాంపురం పెన్ పవర్-మే 25**

స్థానిక గ్రామ దేవత అంకాలమ్మ తల్లికి ఈరోజు ఘనంగా పాల పొంగళ్ళు సమర్పించారు. బెస్త కాలనీ లో జరుగుతున్న సీతారాముల కళ్యాణం లో చివరి రోజు సందర్భంగా అంకాలమ్మ తల్లికి పొంగళ్ళు పెట్టి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. సీతారాముల కళ్యాణం అనంతరం చివరి రోజున సాంప్రదాయంగా ఈ పొంగళ్ళు పెట్టడం అనేది ఆనవాయితీగా వస్తుంది. ఈ గ్రామ దేవతకు చుట్టుపక్కల నుంచి వచ్చే భక్తులు కాకుండా ప్రకాశం కడప తెలంగాణ నుండి భక్తులు తరలివస్తారు. భక్తులు మొక్కుబడులు తీర్చుకొని తీర్థప్రసాదాలు సేకరించారు ఈ కార్యక్రమంలో మండల మాజీఉపాధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్. మిరపల్లివెంకటయ్య. ఎస్ రమణయ్య. బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తోట ప్రణీత్‌కు బలిజ

## - కాపు సంఘ సత్కారం



**కావలి పెన్ పవర్- మే 25**

బలిజ - కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బలిజ కాపురస్తు రాలు, ఒంటరి మహిళ, తోట ఝాన్సీ కుమారుడు తోట ప్రణీత్ ఇటీవల విడుదలైన 10 వ తరగతి (ఎస్.ఎస్.సి.) ఫలితాలలో 593/600 మార్కులు సాధించి, టౌన్ ఫస్ట్ గా నిలిచిన సందర్భంగా సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య అధ్యక్షతన ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక "లేక్ వ్యూ ' ఫంక్షన్ హాలు లో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా హాజరైన సూరిశెట్టి గోపికిషన్, విద్యార్థిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థికి రు. 25 వేలు. నగదును అందజేసి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విద్యార్థి తోట ప్రవీణ్ మాట్లాడుతూ, తనను సత్కరించిన సంఘ సభ్యులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఐ.ఏ.ఎస్. చదవాలని ఆశ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో బలిజ - కాపు సంక్షేమ సంఘం బాధ్యులు నున్నా సచ్చితానందం, నాగిశెట్టి శ్రీనివాసులు, నాగేశ్వరరావు,ఆళ హరి వెంకయ్య, పసుపులేటి శ్రీనివాసులు, లెక్చరర్ ఎగటీల వెంకటేశ్వరరావు, గరికల మాలకొండయ్య, మామిడాల మధు, యాదాల హరిబాబు, బచ్చు ప్రసాదరావు,విద్యార్థి తల్లి ఝాన్సీ, బలిజ కుటుంబీకులు, పాల్గొన్నారు.

# కావలిలో సమైక్యత యాత్రలు ప్రారంభం

**కావలి పెన్ పవర్- మే 25**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమైక్యత యాత్రలు ఆదివారం వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ స్ట్రీట్ లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రారంభించారు. అనంతరం వైకుంటపురం, ప్ జండా చెట్టు, పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు, చెరువు కట్ట సంఘం ఏరియాలలో కార్యకర్తలు ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గంలో ఏప్రిల్ 26వ తేదీన పర్యాటకులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి 26 మందిని బలి కొన్నారని ఇది చాలా బాధాకరమని 26 మంది ప్రాణాలు బలి తీసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనదని అన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండించడంలో ప్రజానికం ఐక్యత సమైక్యత స్ఫూర్తి దాయకమని ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకో రావడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి వారి పథకాన్ని వమ్ము చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం రమణయ్య సామేలు, నారాయణ, నాగమ్మ సునీత తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కావలిలో అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

## అగ్రిగోల్డ్ కేసును ప్రత్యేక కేసుగా చూడాలి




**కావలి పెన్ పవర్- మే 25**

కావలి పట్టణంలోని సిపిఎం పార్టీ ఆఫీస్ లో ఆదివారం కావలి నియోజకవర్గం సంబంధించిన అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తిరుపతి రావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి ఇప్పటికి 11 సంవత్సరాలు అవుతుందని మూతపడిన దగ్గర నుండి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు అలాగే కావలిలో సిపిఎం పార్టీ యొక్క అండదండలతో మేము పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వం మా ముందుకు వచ్చి ఏవైతే కొన్ని డిమాండ్లు ప్రభుత్వం ముందు పెట్టామె వాటిని చేయడానికి ముందుకు వచ్చిందని అన్నారు. మేము పెట్టిన డిమాండ్లు ఏమిటంటే అనేక వేల కేసుల్లో ఒకటిగా అగ్రిగోల్డ్ కేసు ఉంది కాబట్టి ఆ కోర్టులో కాకుండా స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి ఈ సమస్య పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో నిబద్ధత కలిగిన ఉన్నతాధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో కమిటీలు వేసి అగ్రిగోల్డ్ ఆస్తులు అన్నిటిని కూడా మరల ఒకసారి వెరిఫికేషన్ చేసి అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ కట్టి వాటిని విక్రయించి లేదా లీజుకు ఇచ్చి డబ్బులు కట్టిన బాధితులకు న్యాయం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దృష్టి సాధించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం చేస్తున్న సర్వే తొందరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి. అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు టి. సురేష్, జిల్లా ప్రచారకార్యదర్శులు రాధాకృష్ణ, జి మాల్యాద్రి రెడ్డి అగ్రిగోల్డ్ సంఘం కావలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ర్యాంకర్స్ డే



**కావలి పెన్ పవర్ - మే 25**

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్ వద్ద కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల వెల్లడించిన పదవ తరగతి ఫలితాలలో కావలి పట్టణములోని ఏ హాస్టల్లోనైతే అత్యధిక మార్కులతో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, అదేవిధంగా కావలి పట్టణ స్థాయిలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, అదే విధంగా కావలి పట్టణంలోఇంటర్ సెకండియర్ ( ఫైనల్ ఇయర్) లో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ (ఆర్ట్స్) సబ్జెక్టుల్లో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కావలి పట్టణ జె వి వి శాఖ తరపున నగదు ప్రోత్సాహక బహుమతులు అందించుటకు కార్యవర్గము తీర్మానించడమైనది. అదే విధంగా రాబోయే నీట్, ఎంసెట్, పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ర్యాంకులను సాధించిన విజేతలను కూడా జె వి వి సత్కరించుటకు తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, కోశాధికారి టి. సుబ్బరామశర్మ, జిల్లా జెవివి ఉపాధ్యక్షులు పి. జానకిరామ్, జె వి వి పట్టణ ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, శ్రీకర్ల. వెంకయ్య, కె. హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శులు గాదిరెడ్డి. మురళీకృష్ణ ఎం.వి.న్. ప్రసాదరావు, కె. జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోకెల్లా తీయనైన పదం అమ్మ

## మంత్రి నారాయణ కుమార్తె షరీని.





**పెన్ పవర్ నెల్లూరు - ప్రతినిధి మే 25**

అమ్మ...ఆ పదంలో ఆప్యాయత, అనురాగం, ఆనందం, ఆత్మీయత, ఆదర్శం, కమ్మదనం, తీయదనం ఎంత చెప్పినా తక్కువేనని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె షరీని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని పప్పులవిధిలో జరిగిన ముక్కల ద్వారకనాథ్ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో జరిగిన తల్లికి వందనం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలోకెల్లా తీయనైన పదం అమ్మ అని అమ్మ ఋణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిదన్నారు మాటలకు అందనిది అమ్మ ప్రేమ అని..బ్రహ్మ సృష్టించిన వాటిలో అమ్మను మించిన అపురూపం లేదన్నారు..అమ్మ అంటే ఓ అనుభూతి... ఓ అనుబంధం... ఓ ఆప్యాయత...ఓ ఆత్మీయత అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కృషి అభినందనీయం

**- రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 25**

రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మండల ఎన్నికలు జరపటంలో మూడవ స్థానంలో ఉందని అలాగే వైశ్య భవన్ నందు లిఫ్టు, ఆధునీకరణ పనులు వంటి కార్యక్రమాలు చేపడుతున్న జిల్లా ఆర్యవైశ్య సంఘాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ అభినందించారు. ఆదివారం ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా హనుమంతరావు ఆధ్వర్యంలో జిల్లాలోని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కోశాధికారుల ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు చలువాది బద్రీనాథ్, బాపట్ల జిల్లా అధ్యక్షులు తూనుగుంట శ్రీనివాసులు, పల్నాడు జిల్లా అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి వక్కల గడ్డ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్వల శ్రీనివాసులు, జిల్లా మీడియా చైర్మన్ చెక్క కేశవులు, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యవర్గ, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమ్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్ కు విశేష స్పందన

**- 400 మందికి పైగా పాల్గొన్న విద్యార్థులు**

**- విద్యార్థుల్లో స్కిల్స్ ను పెంపొందించడమే మెరిట్ టెస్ట్ లక్ష్యం**





**కందుకూరు పెన్ పవర్, మే 25:**

విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడమే ప్రధాన లక్ష్యంగా శ్రీ గౌతమ్ ఒలంపియాడ్ స్కూల్ లో ఆదివారం నిర్వహించిన మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కు విశేష స్పందన లభించినట్లు ఆ పాఠశాల చైర్మన్ పాలడుగు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడమే ఈ టాలెంట్ టెస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ టెస్ట్ నందు 95 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 100 శాతం స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే 90 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 75 శాతం, 80 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 50 శాతం, 75 పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు 25% స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. త్వరలో పరీక్షా ఫలితాలను తెలియజేసే, విజేతలకు రాయితీలు ప్రకటిస్తామన్నారు. పాఠశాల డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులను ఆయన మెచ్చుకున్నారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ మద్దిరాల మాలకొండయ్య ఆద్వర్యంలో జరిగిన మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దామా మల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి









**కందుకూరు పెన్ పవర్, మే 25:**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని దామా మల్లేశ్వరరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులు మల్లేశ్వర రావు కు కేక్ తిరిగింది తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షుడు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, పొడపాటి మహేష్, అల్లం వెంకటేశ్వర్లు,ముప్పవరపు వేణు, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర, నరేంద్ర, సవిడి బోయిన వెంకటకృష్ణ, ఘట్టమనేని సుబ్బారావు, బెజవాడ ప్రసాద్ ,కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, కల్లూరి శైలజ పువ్వాడి మౌనిక, మన్నం శైలజ అశ్విని, కంసాని మయూరి, రసూల్ బి పట్టణంలోని వార్డు అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ఏరిక్షన్ బాబు అవినీతి తీరు పార్టీకి నష్టం

**నియేజకవర్గంలో గ్రూపు రాజకీయాలతో టీడీపీని ముక్కలు చేస్తుంటే చూస్తూ ఊరుకొం**

**పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నావాడిని, డాక్టర్ కు బలం లేదనుకుంటున్నారా**

**మహానాడు తర్వాత నియజకవర్గ అవినీతి పై, ఇంచార్జ్ గ్రూపు రాజకీయంపై లెక్కతేలుస్తాం**



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెనపవర్ మే 24**

తెలుగుదేశం పార్టీ అంటే నీతి నిజాయితీకి. క్రమశిక్షణ కు మారుపేరని, నియజకవర్గ ఇంచార్జి గుడూరి ఏరిక్షన్ బాబు తీరు వల్ల పార్టీకి తీరని నష్టం జరుగుతుందని, ఆయన స్వార్థ వర్గ రాజకీయాలవల్ల,నిజమైన కార్యకర్తలు, నాయకులు నష్టపోతున్నారని మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ప్రముఖ వైద్యులు మన్నే రవీంద్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు యర్రగొండపాలెం నియజకవర్గంలో ఇంచార్జ్ ఏరిక్షన్ బాబు అవినీతికి పాల్పడుతూ. తెలుగుదేశం పార్టీని. చంద్రబాబు పాలనను భ్రష్టు పట్టిస్తున్నాడని. స్వంత పార్టీ వాళ్ళే పార్టీని అసహ్యహించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిందని ఇంతవరకు సహనంగా ఉన్నామని, ఇంచార్జి ఏరిక్షన్ బాబు చేష్టల వల్ల పార్టీ నష్టపోవడం తమకు నచ్చడం లేదని అన్నారు.తాను పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తున్నావాడినని. ఇంచార్జ్ ఏ పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా గ్రూపులు కడుతున్నాడని అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గం లో విపరీతంగా అవినీతి జరుగుతుంటే అధిష్టానం, ఇంచార్జి మంత్రి గాలికి వదిలేసారని ఇలా అయితే నియోజకవర్గంలో పార్టీ నాశనం తప్పదని అన్నారు. నేను సంతకం పెడితేనే ఏరిక్షన్బాబు ఇక్కడికి వచ్చాడని అతను పార్టీ కోసం కష్టపడ్డవాళ్ళను దూరంపెడితే వూరుకునేదిలేదని వచ్చే నెల 12తర్వాత తాడోపేడో తేల్చుకుంటామని తెలిపారు. యర్రగొండపాలెం లో ఉపాది కూలిలనుండి డబ్బులు వసూలు చేయడం సిగ్గు చేటని టీడీపీ అంటేనే బయపడి పోతున్నారని అన్నారు. ఇంచార్జి చేస్తున్న అవినీతి రాజకీయం వల్ల స్థానిక ఎన్నికలలో ఘోరంగా ఓడిపోక తప్పదని అన్నారు.దోర్నాల నాయకులుమాజీ త్రిసభ్య కమిటీ సభ్యులు అంబటి వీరారెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రావడం కోసం శ్రమించిన నాయకులు, కార్యకర్తలు ఇంచార్జి అవినీతి తీరు వల్ల తీవ్రంగా నష్టపోయారని. నియోజక వర్గంలో బియ్యం, మద్యం, ఇసుక మాఫియా తో జనజీవనం దుర్భరంగామారిందని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని గ్రూపు రాజకీయాలతో తెగులుదేశంగా మారిందని అధిష్టానం చర్యలు తీసుకోకపోవడంతో అవినీతి పరాకాష్టకు చేరిందని అన్నారు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి ఆంజినేయులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అవినీతిలో మునిగితేలిన పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖరరెడ్డి తో ఇంచార్జ్ చేతులు కలిపి భారీగా అవినీతికి పాల్పడ్డాడని, దాదాపు ఆరున్నారా కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. తాము ఫిర్యాదు చేస్తే సస్పెండ్ చేశారని. చంద్రన్న ముఖ్యమంత్రి కావాలని, తెలుగుదేశం అధికారంలోకి రావాలని కష్టపడ్డా కార్యకర్తలు. నాయకులు ఇంచార్జి అవినీతి గ్రూపు రాజకీయం వల్ల నష్ట పోయారని, ఇప్పటికే నియోజకవర్గం నుండి అధిష్టానం ఫిర్యాదులు వెళ్లిన గ్రూపులు, అవినీతి తీరు మారలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జీలాని,సీనియర్ నాయకులు వడ్లముడి లింగయ్య, వెన్నవేంకటరెడ్డి, పోతిరెడ్డి రమణారెడ్డి. మేకల బాధరయ్య, అనిల్, వేగినాటి ఆత్మ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.





On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించండి



(3వ పేజీ తరువాయి) నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రాబోవు కాలంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేసి డంపింగ్ యార్డు లేకుండా చేస్తామన్నారు. కడపలో కూడా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే సీవరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేసి వేస్ట్ లిక్విడ్ వాటర్ ను క్లీన్ చేసి నదిలోకి వదులుతామని తెలిపారు. గత ప్రభుత్వం స్వీపింగ్ మిషన్లను మూలన పడేసిందని రాబోవు రెండు సంవత్సరాలలో స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా రూ 125 కోట్లతో నూతన స్వీపింగ్ మిషన్లను అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు. డిట్కో ఇళ్లను హై క్వాలిటీతో నిర్మిస్తే గత ప్రభుత్వం వాటిని విస్మరించిందని తిరిగి వాటిని పూర్తి చేస్తామని తెలిపారు. పంచాయతీ మున్సిపాలిటీలలో సి ఎం ఎఫ్ ఎస్ లోని 3 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్ళించిందని తిరిగి సి ఎఫ్ ఎం ఎస్ లో గ్రీన్ ఛానల్ అమలు చేసి మున్సిపాలిటీలను పంచాయతీలను అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని వాటన్నిటిని గాడిన పెడుతున్నామని తెలిపారు. ముందుగా మున్సిపాలిటీల ఆస్తి పన్నుల వసూళ్లు,జనాభా వివరాలు, మునిసిపాలిటీ పన్నుల డిమాండ్ లు, మున్సిపాలిటీల వారిగా ఇప్పటివరకు పన్నులు ఎంత వసూలు చేసారు, ఇల్ల అసెస్మెంట్ వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో పబ్లిక్ అండ్ హెల్త్ సూపరెండెంట్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ విశ్వనాథ్, టౌన్ ప్లానింగ్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సంజీవ్ కుమార్,కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,కడప మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, మున్సిపల్ కమిషనర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు,ఇతర అధికారులు హాజరయ్యారు.

# సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

## ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్

## ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437 : డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, పెన్ పవర్ మే 25 :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డీఆర్వో కోరారు. సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం :** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# సందడిగా గ్రంధాల శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 25 :** చంద్రశేఖరపురం పట్టణంలోని పాఠశాల ఆవరణలో గ్రంథాలయ శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు ఆదివారం సందడిగా కోలహాలముగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎన్ వెంకటరామయ్య విద్యార్థినీ విద్యార్థులకు యోగ, కోలాటం, తెలుగు పద్యాలు, పుస్తక పఠనం, ఆర్ట్స్, క్రీడలు వివిధ అంశాలపై శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వేసవి విజ్ఞాన తరగతుల శిక్షణను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ వెంకట్రామయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి ఆలయంలో కదిరి పార్థసారథి పూజలు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 25 :** సిఎస్ పురం గ్రామంలో డి జి పేట రోడ్డులో జరుగుతున్న గంగమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా ఆదివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ కదిరి పార్థసారథి గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పార్థసారథికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# యోగాతో ఆరోగ్య భాగ్యం : కమీషనర్ మనోజ్ రెడ్డి




**కడప, పెన్ పవర్ మే 25 :** మన దినచర్యలో యోగా ఒక భాగంగా మారితే ఆరోగ్య భాగ్యం సిద్ధిస్తుందని.. కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. యోగాంధ్ర మసోత్సవాల్లో భాగంగా... ఆదివారం ఉదయం కడప ఆర్ట్స్ కళాశాల ఎదుట మాస్టర్ ట్రైనర్లచే యోగాసనాలపై అవగాహన, శిక్షణ ఇవ్వడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెఎంసి కమిషనర్ మాట్లాడుతూ.. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర క్యాంపెన్ -2025" మాసోత్సవాలు మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా యోగా వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగా సాధనతో మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు. అనంతరం యోగా ట్రైనర్లు కార్యక్రమానికి హాజరైన వారితో.. ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించారు.

**నేత్ర క్యాన్సర్ పై అవగాహన.. :** స్థానిక ఎల్.వి.ప్రసాద్ నేత్ర పరిశోధన కేంద్రం వైద్యులు డా. కావ్య మాధురి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.




నాగరాజులు.. చిన్న పిల్లల్లో వచ్చే ఐ క్యాన్సర్ పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. అనే విషయాలను వివరించడం జరిగింది. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మారథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెఎంసి అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర, డిపివో రాజ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "తప్పిపోయిన పిల్లల దినోత్సవం"



**కడప పెన్ పవర్ మే 25 :** మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప గౌరవ ఎల్.వెంకటేశ్వరరావు మరియు శ్రీమతి సి.ఆసిఫా సుల్తానా, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు "తప్పిపోయిన పిల్లల దినోత్సవం" సందర్భంగా ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1979, మే 25న న్యూయార్క్ లో పాఠశాలకు వెళుతున్న ఆరేళ్ల పిల్లవాడైన ఎటాన్ పాట్జ్ అదృశ్యమయ్యాడు. ఎప్పటికీ చేధించలేని మిస్టరీగా ఆ కేసు మిగిలిపోయింది. 1983లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ మే 25ను ఎటాన్ పాట్జ్ జ్ఞాపకార్థంగా జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవంగా ప్రకటించాడు. 2001, మే 25న మొట్టమొదటిసారిగా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. తప్పిపోయిన పిల్లల, అపహరణకు గురైన పిల్లల గురించి ప్రజల్లో అవగాహన పెంచడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. 2001 నుండి 6 ఖండాల్లోని 20కి పైగా దేశాల్లో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 1998లో యునైటెడ్ స్టేట్స్ లో ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లాయిటెడ్ చిల్డ్రన్ (ఐసీఎంఈసీ) అనే సంస్థ ప్రారంభించారు. పిల్లల అపహరణ, పిల్లలపై లైంగిక వేధింపులు, పిల్లల దోపిడి లేకుండా ప్రపంచాన్ని సురక్షితమైన ప్రదేశంగా మార్చడానికి పనిచేస్తున్న లాభప్రేక్షలేని సంస్థ ఇది.అల్బేనియా, అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బెలారస్, బెల్జియం, బ్రెజిల్, కెనడా, చిలీ, కోస్టారీకా, ఈక్వడార్, జర్మనీ, గ్రీస్, గౌతమాలా, ఐర్లాండ్, ఇటలీ, జమైకా, లుధియానా, మెక్సికో, నెదర్లాండ్స్, పోలాండ్, పోర్చుగల్, రష్యా, సెర్బియా, దక్షిణ కొరియా, స్పెయిన్, తైవాన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ వంటి 29 దేశాలు ఈ ఐసీఎంఈసీ పరిధిలో పనిచేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పిల్లల అపహరణ సమస్యను గుర్తించడానికి, పిల్లలను సంరక్షణకు తీసుకోవలసిన కొన్ని చర్యల గురించి తల్లిదండ్రులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేలా ఐసీఎంఈసీ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. తప్పిపోయిన పిల్లల దినోత్సవం 2025 థీమ్: "తప్పిపోయిన మా పిల్లలను ఇంటికి తీసుకురావడం." చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024 వివరించారు, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి మొదలగు అంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు ప్రవీణ్ కుమార్ మరియు రవితేజ, మెడికల్ ఆఫీసర్ జె లక్ష్మి, సిబ్బంది మరియు పిల్లలు పాల్గొన్నారు.

# పోలీస్ పెరడ్ గ్రౌండ్‌లో యోగ కార్యక్రమం





**అనంతపురం, పెన్ పవర్ మే 25 :** అంతర్జాతీయ యోగ దినోస్తావం (జూన్ 21 ,2025 .)కార్యక్రమం లో భాగంగా "యోగాంధ్ర "మాసోస్తవం (21/5/2025 నుండి 21/6/2025) కార్యక్రమం ఐదవ రోజు అనంతపురం నందు పోలీస్ పెరడ్ గ్రౌండ్ నందు యోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అడిషనల్ పోలీస్ సూపరిండెంట్ అడ్మిన్ రమణమూర్తి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈ బి దేవి ఇరువురు యోగ యొక్క ప్రాముఖ్యత గూర్చి యోగ లో పాల్గొన్న వారికి తెలియపరిచారు. అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యంతో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా యోగ చేసుకోవాలని దీని వలన మానసిక శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు హరినాథ బాబు, ధరణి కిశోర్, రాజు పవన్ కుమార్, బాబు ఆయుష్ జిల్లా అధికారి, డా లల్యా నాయిక్, యోగ మాస్టర్లు గురురాజరావు, కృష్ణవేణి, చలపతి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, డెమో త్యాగరాజ్, ఆరోగ్య బోధన అధికారి గంగాధర్, కిరణ్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ పాల్గొన్నారు.

# సాయి సేవ వృద్ధాశ్రమంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 25 :** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని మనెమ్ముత్తురు గ్రామంలో ఉన్న సాయి సేవ వృద్ధాశ్రమం నందు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎముకలు, శ్రీ సంబంధిత వైద్య నిపుణులు, ఎముకులు, గుండె, డాక్టర్ సి.వెంకటరమణ హార్ట్,డాక్టర్ దినేష్ కుమార్ దొడ్ల ఆర్తో, డాక్టర్ ఆర్. నిరూపమా గైనకాలజిస్ట్ తిరుపతి నుండి డాక్టర్లు విచ్చేసి ఉచితంగా వైద్యాన్ని అందించారు. వైద్యంతోపాటు మందులు కూడా ఉచితంగా అందజేశారు.ఈ వైద్య శిబిరాన్ని టైని టాట్స్ అధినేత వేనాడు ధనంజయ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అమెరికన్ లేజర్ ఐ ఆసుపత్రి డైరెక్టర్ మోదుగుల విజయ్ కుమార్ ఈ మెగా శిబిరంలో పాల్గొన్నారు. అత్యధిక సంఖ్యలో వృద్ధులు ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పరుచూరి సుబ్రహ్మణ్యం, సుంకర ప్రతిమ, సాయి సేవ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మస్తాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో నంది సేవ



**శ్రీకాళహస్తి /పెన్ పవర్ /ప్రతినిధి /మే 25 :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శని త్రయోదశి సందర్భంగా శనివారం ప్రదోష నందిసేవ ఘనంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడి ఉత్సవ మూర్తులకు ఆలయ అర్చకులు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది వాహనంపై స్వామి, అమ్మవార్లను అధిష్ఠింపజేసి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న దేవస్థానం అధికారులు



**శ్రీ కాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 25 :** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం భూముల్లో అక్రమ కట్టడాలను అధికారులు ఆదివారం అడ్డుకున్నారు. దేవస్థానంలో నిత్యం జరిగే అన్నదానం ప్రసాదం, లడ్డూ పోటు నుంచి వచ్చే నీటిని గడ్డేరు కాలువలో కలుపుతారు. ఈ కాలువను కొంతమంది ఆక్రమించి అక్రమ కట్టడాలు చేపట్టారు. దీనిని గుర్తించిన అధికారులు ఈఓ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన నిర్మాణాలను అడ్డుకున్నారు.

# రూ.4.31లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 25 :** శ్రీకాళహస్తి మండలం ఊరందూరులో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదివారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న పలువురికి ఆయన రూ. 4.31 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# వాకాటి చంద్ర వదనమ్మకు నివాళులర్పించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 25 :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి చిన్నమ్మ వాకాటి చంద్ర వదనమ్మకు మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఆదివారం తడ మండలం చేనుగుంట గ్రామంలోని వారి స్వగృహంలో జరిగిన చంద్ర వదినమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొన్న ఆయన చంద్ర వదనమ్మ చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు. అనంతరం వాకాటి నారాయణరెడ్డి తోపాటు చంద్ర వదనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నెలవల సుబ్రహ్మణ్యం వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, గుణ్ణం మధుసూదన్ రెడ్డి పోట్లపూడి రాజేష్, పలువురు నాయకులు ఉన్నారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ మే 25 :** ఈ నెల 26వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని "meekosam.ap.gov.in" వెబ్సైట్‌లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని... ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు నూతన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు/పెన్ పవర్/మే 25 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, శివపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహానికి ఆదివారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరికి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, ఆయన సతీమణి నారా బ్రాహ్మణికి పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డి.ఆర్.గొప్ప మానవతామూర్తి



**కావలి పెన్ పవర్, మే 25 :** డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వెంగళరావు నగర్ లోని డి.ఆర్ విశ్వోదయ సేవాసమితి కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిలుగా ప్రముఖ ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాసులు, ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ భాను ప్రకాష్, ఊపిరితిత్తుల నిపుణురాలు డాక్టర్ భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాదాత,మానవతామూర్తి డి.ఆర్ పేరు మీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్ కుమార్ రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. మంచి విద్యతోపాటు, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేస్తూ వారిలో కూడా సామాజిక స్పృహ, సేవాభావం నింపడం బహు ప్రశంసనీయమన్నారు. నేను విశ్వోదయ, జవహర్ భారతి పూర్వ విద్యార్థి అయినందుకు గర్వంగా వుందన్నారు డి.ఆర్.విశ్వోదయ సేవాసమితి సమాజానికి గొప్ప సేవ చేస్తుందన్నారు. వృద్ధులు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి డైరెక్టర్ కూనం తాతిరెడ్డి , సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దామిశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**కావలి పెన్ పవర్ – మే 25 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ దామిశెట్టి సుధీర్ నాయుడు తండ్రి దామిశెట్టి శ్రీనివాస నాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆదివారం పట్టణంలోని దామిశెట్టి సుధీర్ నాయుడు నివాసానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస నాయుడితో తనకున్న అనుబంధాన్ని చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. దామిశెట్టి శ్రీనివాస నాయుడు డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించి విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారని అలానే రాజకీయంగా అనేక ఉన్నత పదవులు అధిరోహించి ఆ పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని, రెడ్ క్రాస్ పరంగా కూడా వారి సేవలు నిరుపమానమని తెలిపారు.

## మహానాడు సభ పరిశీలనకు వస్తున్న మంత్రి నారా లోకేష్




**కడప పెన్ పవర్ మే 25 :** సిని నటుడు కీర్తిశేషులు స్వర్గీయ నందమూరి తారక రామరావు1982 మార్చి 29 తేది తెలుగుదేశం పార్టీని స్థాపించి మొట్టమొదటి సారి రాయలసీమ, హిందూపురం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీ తో గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి ఆయున్నారు. 2024వ సంవత్సరములో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీ తొ విజయం సాధించి పరిపాలనలోకి వచ్చి ఒక సంవత్సరము అవుతున్న సందర్భంగా మొట్ట మొదటి మహానాడు సభ కార్యక్రమన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్వర్గీయ తారక రామరావు రాయలసీమ లో విజయం సాధించాడన్న ప్రేమ, అభిమానం, జ్ఞాపకాలు తో మొట్టమొదటి మహానాడు సభను రాయలసీమ కడపజిల్లా లో 27,28,29, మంగళ, బుధ, గురువారలు మూడు రోజులు పెడుతున్నాడు. విద్యా మరియు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సోమవారం మహానాడు సభలో పాల్గొని మంగళ, బుధ, గురు మూడు రోజులు జరుగు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులకు భోజనం, సెక్యూరిటీ, తగు వసతులు సౌకర్యలు గురించి విచారణ చేసి నాలుగు రోజులు కడప జిల్లాలోనే బస చేస్తారు.

# కావలిలో సమైక్యత యాత్రలు ప్రారంభం




**కావలి పెన్ పవర్, మే 25 :** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమైక్యత యాత్రలు ఆదివారం వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ స్ట్రీట్ లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య ప్రారంభించారు. అనంతరం వైకుంటపురం, ప్ జండా చెట్టు, పెంకుల ఫ్యాక్టరీ రోడ్డు, చెరువు కట్ట సంఘం ఏరియాలలో కార్యకర్తలు ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గంలో ఏప్రిల్ 26వ తేదీన పర్యాటకులపై టెర్రరిస్టులు కాల్పులు జరిపి 26 మందిని బలి కొన్నారని ఇది చాలా బాధాకరమని 26 మంది ప్రాణాలు బలి తీసిన ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైనదని అన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండించడంలో ప్రజానికం ఐక్యత సమైక్యత స్ఫూర్తి దాయకమని ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకో రావడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ ఉగ్రవాదుల దాడిని దేశ ప్రజలు సమైక్యంగా నిలబడి వారి పథకాన్ని వమ్ము చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం రమణయ్య సామేలు, నారాయణ, నాగమ్మ సునీత తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం.ఆర్.ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి భరోసా



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 25 :** సీఎం.ఆర్.ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజక వర్గంలోని పలువురు లబ్ధిదారులకు మంత్రి సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 49 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం. ఆర్. ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని అన్నారు. సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమంది పేదల ప్రాణాలు కాపాడారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల విద్య, వైద్యం, ఆరోగ్యానికి మా ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత. 70 ఏళ్ళు దాటిన వారికి పియంజేఏవై కింద రూ.5 లక్షల ఉచిత వైద్యం అందిస్తాం. పొగాకు రైతు సమస్యలపై వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడ్డారని, నాడు జగన్ కి పొగాకు రైతుల సమస్యలు కనపడలేదా ? అని ప్రశ్నించారు. పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని, బయ్యర్లు, కంపెనీలతో మాట్లాడి పొగాకు రైతులకు న్యాయం చేస్తున్నాం అని పేర్కొన్నారు.పొగాకు రైతుల నుంచి చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.



# సివియన్‌లో ఉచిత వైద్య శిబిరం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 25 :** సీవిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్.. ఆస్టర్ రమేష్ నల్లూరి సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం సీవిఎన్ క్లబ్ నందు నిర్వహించారు. 200 మందికి పైగా రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శివకృష్ణ నువ్వుల, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ జహంగీర్ సుల్తాన్, డాక్టర్ స్నేహప్రియ నల్లూరి, డాక్టర్ శ్రీ చరణ్ చాగంటిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్వాసకోశ వైదనిపుణులు డా.జహంగీర్ సుల్తాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోవిడ్ వేరియంటేషన్ గురించి ప్రజలు ఆందోళన చెంద వలసిన అవసరం లేదని, ఇది ప్రమాదకరమైనది కాదని, శానిటైజర్స్ ను వాడుతూ, మాస్కులు ధరిస్తూ జాగ్రత్తగా ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివీయన్ రీడింగ్ రూమ్ క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గుర్నాథరావు మాట్లాడుతూ సభ్యుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కోడూరి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ఆర్ నితిన్ రాజ్ రెడ్డి, కోశాధికారి ఆరిగ వీరప్రతాప్, సంయుక్త కార్యదర్శి తోట సాయి నవీన్, కార్యవర్గ సభ్యులు కరేటి కిరణ్ బాబు, చక్కా రామకృష్ణారావు జల్లిపల్లి పూర్ణ చందర్రావు, క్లబ్ మేనేజర్ బి శివారెడ్డి ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు, మహా నివేదన, అభిషేకోత్సవం





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 25 :** చంద్రశేఖరపురం మండలంలోని మిట్టపాలెం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి తదుపరి స్వామివారి మూలవిరాట్ మరియు ఇతర దేవతామూర్తులను పట్టు వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలతో, పూల మాలలతో ప్రత్యేక అలంకరణ చేశారు శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో పూజా కార్యక్రమం ను ఘనముగా నిర్వహించారు అనంతరం దేవస్థాన ఆవరణలోని గోశాలలో గోమాతను పూజించి గోపూజ కార్యక్రమమును వైభవంగా నిర్వహించారు అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలతో భక్తులు నైవేద్యం పొంగళ్ళు స్వామివారికి సమర్పించారు ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్న ప్రసాదవితరణ కార్యక్రమమును నిర్వహించారు ఈ కార్యక్రమంలో వాకా ఆదినారాయణ కుటుంబ సభ్యులు నారాయణమ్మ, లక్ష్మీనారాయణ, స్వప్న ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.





మహానాడులో మన ఎమ్మెల్యే బిజిబిజీ...
చక చక ఏర్పాటు చేస్తున్న కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి...

## ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం, పెన్ పవర్ మే 25 :** ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ను https://yogandhra.ap.gov.in/#/ home/launchone లో చేసుకోవాలని తెలిపారు. yogandhra.ap.gov.in యాప్‌లో ఎంటర్ అయ్యాక లాంచ్ అని వస్తుందని, లాంచ్ ని క్లిక్ చేస్తే లాగిన్, రిజిస్ట్రేషన్ వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూనికేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

# రాధాకృష్ణుల ప్రేమ....

## సివి భాస్కర్ రెడ్డి కడప



కడప పెన్ పవర్ మే 25 : ప్రేమ గురించి వివరిస్తూ... ప్రేమకు నిర్వచనం చెప్పడం చాలా కష్టమైనది. ఉదాహరణకు రాధా కృష్ణల ప్రేమను చెప్పుకోవచ్చు. కొంత వివరణ... నిస్వార్థమైనది సాధారణ ప్రేమలో ఆశలు, అంచనాలు, స్వార్థం ఉండవచ్చు. కానీ ఆధ్యాత్మిక ప్రేమలో ఎటువంటి అంచనాలు, తిరిగి ఏదైనా పొందాలనే కోరిక ఉండవు. ఇది కేవలం ఇవ్వడం, త్యాగం చేయడంలోనే ఆనందాన్ని పొందుతుంది. బంధాలు లేనిది : ఆధ్యాత్మిక ప్రేమకు ఎటువంటి షరతులు ఉండవు. ఒక వ్యక్తి గుణాలు, లోపాలతో సంబంధం లేకుండా, వారిని ఉన్నది ఉన్నట్లుగా అంగీకరించడం. ఇది ఎప్పటికీ మారదు, పరిస్థితులను బట్టి దాని తీవ్రత తగ్గదు. సార్వత్రికమైనది : ఆధ్యాత్మిక ప్రేమ కేవలం మానవులకు మాత్రమే పరిమితం కాదు. ఇది ప్రకృతి పట్ల, జంతువుల పట్ల, మొక్కల పట్ల, చివరికి సృష్టిలోని ప్రతి అణువు పట్ల విస్తరిస్తుంది. సృష్టిలోని ప్రతి దానిలోనూ దివ్యత్వాన్ని చూడగలగడం ఈ ప్రేమకు ఆధారం.

దివ్యమైన అనుసంధానం నిజమైన ఆధ్యాత్మిక ప్రేమ దైవంతో అనుసంధానం కావడానికి ఒక మార్గం. మనం ప్రేమించినప్పుడు, మన హృదయాలు విస్తరిస్తాయి, మన అహం కరుగుతుంది, మరియు మనం విశ్వ



చైతన్యంతో ఏకమవుతాము. దైవం అంటే ప్రేమ స్వరూపం కాబట్టి, ప్రేమ మార్గం దైవం వైపు దారితీస్తుంది.

ఆత్మ వికాసం : ప్రేమ అనేది ఆత్మను శుద్ధి చేసి, ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే ఒక శక్తి. మనం ఇతరులను ప్రేమించినప్పుడు, క్షమించినప్పుడు, సేవా భావంతో ఉన్నప్పుడు, మన ఆత్మ వికసిస్తుంది. ఇది మనలోని ప్రతికూల భావాలను తొలగించి, సానుకూలతను, శాంతిని నింపుతుంది. ఐక్యత : ఆధ్యాత్మిక ప్రేమ మనం అందరం ఒకటే అనే భావనను కలిగిస్తుంది. భేదాలు, విభజనలు తాత్కాలికమని, లోలోపల మనం అంతా ఒకే దివ్య శక్తిలో భాగమని అర్థం చేసుకోవడం. ఈ ఐక్యతా భావన నుంచే కరుణ, దయ, సహనం ఉద్భవిస్తాయి.

**ఆధ్యాత్మిక ప్రేమ ఆచరణ :** ఆధ్యాత్మిక ప్రేమ కేవలం ఒక భావన కాదు, అది ఒక ఆచరణ. సేవా భావం ఇతరులకు నిస్వార్థంగా సేవ చేయడం ద్వారా ప్రేమను ఆచరించవచ్చు. కరుణ ఇతరుల బాధలను అర్థం చేసుకుని, వాటిని తగ్గించడానికి ప్రయత్నించడం. క్షమ ఇతరుల తప్పులను క్షమించడం ద్వారా మనసును తేలికపరుచుకోవడం. కృతజ్ఞత జీవితంలోని ప్రతి చిన్న విషయానికి కృతజ్ఞత కలిగి ఉండటం. ధ్యానం ధ్యానం ద్వారా మన హృదయాన్ని తెరిచి, విశ్వ ప్రేమను అనుభవించడం. సంక్షిప్తంగా, ఆధ్యాత్మిక భాషలో ప్రేమ అంటే కేవలం భావోద్వేగం కాదు, అది సృష్టిలోని అంతర్భాగమైన దివ్య శక్తి, జీవన సారం, మరియు మన ఆత్మను ఉన్నత స్థాయికి తీసుకువెళ్ళే మార్గం. ఇది మనల్ని దైవంతో, సకల ప్రాణులతో ఏకం చేసే అత్యున్నత అనుభూతి.

## తోట ప్రణీత్‌కు బలిజ-కాపు సంఘ సత్కారం




**కావలి పెన్ పవర్– మే 25 :** బలిజ – కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బలిజ కాపురస్తు రాలు, ఒంటరి మహిళ, తోట ఝాన్సీ కుమారుడు తోట ప్రణీత్ ఇటీవల విడుదలైన 10 వ తరగతి (ఎస్.ఎస్.సి.) ఫలితాలలో 593/600 మార్కులు సాధించి, టౌన్ ఫస్ట్ గా నిలిచిన సందర్భంగా సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య అధ్యక్షతన ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక “లేక్ వ్యూ ‘ ఫంక్షన్ హాలు లో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన సూరిశెట్టి గోపికిషన్, విద్యార్థిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థికి రు. 25 వేలు. నగదును అందజేసి, ఆశీర్వదించారు.ఈ సందర్భంగా విద్యార్థి తోట ప్రవీణ్ మాట్లాడుతూ, తనను సత్కరించిన సంఘ సభ్యులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ఐ.ఏ.ఎస్. చదవాలని ఆశ పడుతున్నారు. ఈ కార్యక్రమంలో బలిజ – కాపు సంక్షేమ సంఘం బాధ్యులు నున్నా సచ్చితానందం, నాగిశెట్టి శ్రీనివాసులు, నాగేశ్వరరావు,ఆళ హరి వెంకయ్య, పసుపులేటి శ్రీనివాసులు, లెక్చరర్ ఎగటీల వెంకటేశ్వరరావు, గరికల మాలకొండయ్య, మామిడాల మధు, యాదాల హరిబాబు, బచ్చు ప్రసాదరావు,విద్యార్థి తల్లి ఝాన్సీ, బలిజ కుటుంబీకులు, పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ 2025 గ్రాండ్ ఫినాలేకు మిస్ ఇండియా



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 అందాల పోటీలు హైదరాబాద్ వేదికగా తుది అంకానికి చేరుకుంటున్నాయి. 72వ ఎడిషన్ అయిన ఈ అంతర్జాతీయ పోటీల్లో 110కి పైగా దేశాల నుంచి సుందరీమణులు విశ్వసుందరి కిరీటం కోసం తీవ్రంగా పోటీపడ్డారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో జరిగిన 'టాప్ మోడల్ ఛాలెంజ్' లో భారత అందాల తార నందిని గుప్తా అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, నలుగురు ఖండాంతర విజేతలలో ఒకరిగా నిలిచారు. ఆమె విజయం పట్ల సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. 'టాప్ మోడల్ ఛాలెంజ్' పోటీల్లో యూరప్ నుంచి మిస్ ఐర్లాండ్ జాస్మిన్ గెర్హార్ట్, ఆఫ్రికా నుంచి మిస్ నమీబియా సెల్మా కమాన్య, అమెరికా అండ్ కరేబియన్ నుంచి మిస్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్, ఆసియా అండ్ ఓషియానియా నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా విజేతలుగా నిలిచారు. ఈ నలుగురు విజేతలు నేరుగా గ్రాండ్ ఫినాలేకు అర్హత సాధించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ నెల 31న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో అంగరంగ వైభవంగా గ్రాండ్ ఫినాలే పోటీ జరగనుంది. ఈ ఫైనల్ రౌండ్‌లోనే ఈ ఏడాది విశ్వసుందరి ఎవరో తేలనుంది. ఈ పోటీల్లో గెలుపొందిన విశ్వసుందరికి ఏకంగా ఒక మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు 8 కోట్ల రూపాయలు) ప్రైజ్ మనీగా ఇస్తారని సమాచారం. అంతేకాకుండా, ప్రపంచ స్థాయి యాడ్స్, కార్పొరేట్ కంపెనీల యాడ్స్ రూపంలో భారీగా సంపాదించే అవకాశాలు కూడా ఉంటాయని అంటున్నారు.


ఈ అందాల పోటీల్లో ఒక అరుదైన, వివాదాస్పద ఘటన కూడా చోటు చేసుకుంది. మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ అందాల పోటీల నుంచి మధ్యలోనే వెళ్లిపోయారు. పోటీల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. 74 ఏళ్ల మిస్ వరల్డ్ పోటీల చరిత్రలో ఒక కంటెస్టెంట్ ఇలా మధ్యలో వెళ్లిపోవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మిల్లా మాగీ ఆరోపణలను మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ తోసిపుచ్చింది. ఆమె ఆరోగ్యం బాగోలేదని చెప్పి వెళ్లిపోయారని, ఇప్పుడు ఇలాంటి ఆరోపణలు చేయడం ఆశ్చర్యకరమని నిర్వాహకులు తెలిపారు.

## మైసూర్ పాక్ చరిత్ర ఇదీ.. అవమానించొద్దు: రాజావారి వంటమనిషి



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉన్న పర్యాటక ప్రాంతంలో గతనెల 22న ఉగ్రవాదులు దాడులు జరపడం .. 26 మంది ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. దీనివెనుక పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఉన్నారని పేర్కొన్న భారత ప్రభుత్వం.. వెంటనే ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. దీనిద్వారా కీలకమైన 9 లక్ష్యాల ను ఏర్పాటు చేసుకుని పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసింది. దీనికి ప్రతిగా.. పాక్ దాడులకు దిగింది. మొత్తానికి భారత్ పైచేయిసాధించింది. అయితే.. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా భారత్‌లో ఉద్యమాలు జరిగాయి. తిరంగా ర్యాలీలు జరిపి.. భారత సైని కులకు మద్దతుగా నిలిచారు. ఈ క్రమంలోనే –పాక్– అన్న పేరు వినిపిస్తేనే భారత ప్రజలు మండిపడ్డారు. –పాక– పేరును స్వచ్ఛందంగానే ప్రజలు ఛీత్కరించారు. ఈ క్రమంలోనే కీలకమైన సంప్రదాయ వంటకాలకు ఉన్న –పాక్– పేరును కూడా మార్పు చేశారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా చిరపరిచయమైన మైసూర్ పాక్ పేరుపై కూడా వివాదం రేగింది. పాక్‌ను తీసేసి.. మైసూర్ శ్రీగా పేరు పెట్టారు. అయితే.. ఈ విషయంపై తాజాగా కొన్ని దశాబ్దాల కిందటి వరకు మైసూరు మహారాజు కుటుంబానికి వంటలు చేసిన కుటుంబం స్పందించింది. మైసూర్‌ను పాలించిన వడయార్ రాజకుటుంబానికి –కకాసుర మడప్ప– అనే వ్యక్తి కుటుంబం వంటలు చేసేది. ఆ కుటుంబ వారసుడిగా ప్రస్తుతం ఎస్. నటరాజ్ ఉన్నారు. ఈయన కూడా.. వంటలు చేయడంలో దిట్ట. ప్రస్తుతం మన దగ్గర పుల్లారెడ్డి స్వీట్స్ మాదిరిగానే కర్ణాటకలో ఈయన గురు స్వీట్స్ పేరుతో పెద్ద ఎత్తున వ్యాపారంచేస్తున్నారు. మైసూర్ పాక్‌లోని పాక్‌పై ఆయన స్పందిస్తూ.. 19వ శతాబ్దంలో నాలుగో కృష్ణరాజ వడయార్ వద్ద వంటవాడిగా ఉన్నతన తాత కకాసుర మడప్ప ఈ మిఠాయిని తొలిసారిగా తయారుచేశారని తెలిపారు. రాజుకు అది బాగా నచ్చడంతో ఆ రాజవంశానికి గుర్తుగా 'మైసూర్‌పాక్'గా పేరు పెట్టారని.. కాబట్టి.. ఇది పాకిస్థాన్‌కు సంబంధించింది కాదన్నారు. అచ్చం మన భారతీయ సంప్రదాయానికి సంబంధించిన వంటకమేనని చెప్పారు. కన్నడలో 'పాక' అంటే చక్కెర లేదా బెల్లంతో చేసే పదార్థం అని అర్థమని వివరించారు. కాబట్టి మైసూర్ పాక్‌లో వేరే అర్థాలు తీయొద్దని ఆయన కోరారు. అలా చేస్తే.. మన పూర్వీకులను మనం అవమానించిన వారమవుతామన్నారు.

# మహానాడు నుంచే 'సూపర్ సిక్స్'.. కార్యకర్తలకు మాత్రమేనట..



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పెద్ద పండుగ మహానాడు నుంచి సూపర్ సిక్స్ అమలు చేయాలని నిర్ణయించారు. అయితే ఈ సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని కేవలం తన పార్టీ కార్యకర్తలకే పరిమితం చేయాలని చంద్రబాబు డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చేందుకు సూపర్ సిక్స్ హామీలు కారణమయ్యాయని భావిస్తున్నారు. ఆ అధికారం శాశ్వతం అవ్వాలంటే టీడీపీ కార్యకర్తలకు మేలు జరిగేలా 'సూపర్ సిక్స్' ఉండాలని నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు తన కార్యకర్తల కోసమే ప్రత్యేక కార్యక్రమం రూపొందించడం విశేషంగా చెబుతున్నారు. సూపర్ సిక్స్ అనగానే గత ఎన్నికల ముందు చంద్రబాబుతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలే గుర్తుకువస్తాయి. ఇందులో ప్రధానంగా దీపం–2 పథకం కింద సబ్సిడీ గ్యాస్ సిలండర్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇంకా మిగిలిన హామీలు అమలు చేయాల్సివుంది. ప్రతిపక్ష నేత జగన్ కూడా ఎప్పటికప్పుడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేదని, ప్రజలను చంద్రబాబు మోసం చేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. జగన్ ఎప్పుడు మీడియా ముందుకు వచ్చినా సూపర్ సిక్స్ పైనే ఫోకస్ పెడుతున్నారు. అయితే జగన్ విమర్శలను పెద్దగా పట్టించుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నాదని చెబుతూ, హామీల అమలుకు కొంత సమయం కావాలని ఏడాదిగా చెబుతూ వస్తున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా వచ్చే నెల 12న రెండు కీలక హామీలను అమలు చేయాలని నిర్ణయించారు. వాటిలో ఒకటి తల్లికి వందనం కాగా, మరొకటి అన్నదాతా సుఖీభవ. అంతేకాకుండా మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని అమలుపై త్వరలోనే విధాన నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో తాను అధికారంలోకి వచ్చిన సూపర్ సిక్స్ హామీలును ఒకేసారి అమలు చేయాలేని పరిస్థితిలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. తన పార్టీ కార్యకర్తల కోసం 'సూపర్ సిక్స్' తక్షణం అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడమే ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అయితే కార్యకర్తలకు మాత్రమే సూపర్ సిక్స్ అమలు చేసి మిగిలిన వారిని విస్మరిస్తారా? అని ప్రశ్న తలెత్తుతోంది. అయితే టీడీపీ వివరణ చూస్తే, చంద్రబాబు ప్రతిపాదిస్తున్న ఈ సూపర్ సిక్స్ పై ఎవరికీ పెద్దగా అభ్యంతరాలు ఉండవని అంటున్నారు.

ప్రభుత్వం తరపున ప్రజలు అందరికీ సూపర్ సిక్స్ అమలు చేస్తామని భరోసా ఇస్తున్న సీఎం చంద్రబాబు.. టీడీపీ కార్యకర్తల కోసం మరో ఆరు స్కీములు రెడీ చేశారు. వాటికి కూడా సూపర్ సిక్స్ అని పేరు పెట్టడం ఆసక్తికరంగా మారింది. ఆ ఆరు స్కీముల ద్వారా కార్యకర్తల సంక్షేమం చూస్తారని అంటున్నారు. టీడీపీ కార్యకర్తల కోసం రూపొందించిన సూపర్ సిక్స్ లో మొదటిది..'నా తెలుగు కుటుంబం' కాగా, 2. స్త్రీ శక్తి, 3. సోషల్ రీ ఇంజనీరింగ్, 4.యువగళం, 5. అన్నదాతకు అండ, 6.కార్యకర్తే అధినేత. మహానాడు వేదికగా కార్యకర్తల కోసం ఈ సూపర్ సిక్స్ స్కీములును అమలు చేయాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం బీమా సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది టీడీపీ. ఇప్పుడు మరింత మేలు చేసేలా ఈ ఆరు నిర్ణయాలు తీసుకున్నారు. 'నా తెలుగు కుటుంబం' అనే తొలి ప్రాధాన్యం ద్వారా టీడీపీ కార్యకర్తలు ఎక్కడ ఉన్నా ఆయా రంగాల్లో నెంబర్ –1 గా రాణించేలా శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా మహిళా కార్యకర్తల కోసం స్త్రీ శక్తి, యువత కోసం యువగళం కింద చేయూత అందించనున్నారు. సోషల్ రీ ఇంజనీరింగ్ ద్వారా పార్టీలో అన్నివర్గాలు, కులాల వారికి న్యాయం జరిగేలా చూస్తారు. అందరికీ పదవుల్లో ప్రాధాన్యమిస్తారు. అదేవిధంగా పార్టీకి తొలినుంచి వెన్నుదన్నుగా నిలిచిన రైతులకు సాంకేతిక సహకారం అందిస్తారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ లో చివరిదశైన కార్యకర్తే అధినేత ద్వారా కార్యకర్తలను ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నారు. సీనియర్లను పక్కనపెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా కొత్తరక్తాన్ని ఎక్కించాలని భావిస్తున్నారు. కార్యకర్తల కోసం ప్రవేశపెట్టనున్న ఈ సూపర్ సిక్స్ ద్వారా అధికారం శాశ్వతం చేసుకోవాలని టీడీపీ వ్యూహరచన చేస్తోంది.

# కవిత కొత్త పార్టీ పేరుపై క్లారిటీ వచ్చేసిందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** గులాబీ పార్టీలో దెయ్యాలు ఉన్నాయని.. దేవుడు చుట్టూ దెయ్యాలు కాపు కాస్తున్నట్లుగా వ్యాఖ్యలు చేయటం ద్వారా తెలంగాణ విపక్ష పార్టీలో దుమారం రేపిన కవిత వైనం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. పార్టీ పూర్వ వైభవం కోసం బీఆర్ఎస్ దళాలు కిందా మీదా పడుతున్న వేళ.. అందుకు భిన్నంగా ఆ పార్టీ వ్యవస్థాపకుడి కుటుంబానికి చెందిన ఆడబిడ్డ ఇప్పుడు పార్టీకి వ్యతిరేకంగా గళాన్ని విప్పటంతో గులాబీ దండు ఉక్కిరిబిక్కిరి అవుతోంది.పార్టీని నడిపే విషయంలోనూ.. పార్టీ వ్యవహారాల్ని చక్కబెట్టే విషయంలోనూ.. రాజకీయ ప్రత్యర్థుల విషయంలో అనుసరించాల్సిన వైఖరి ఏమిటన్న దానిపై తండ్రి కేసీఆర్ కే సలహాలు ఇచ్చేలా లేఖ రాసిన కవిత తీరు ఒక ఎత్తు అయితే.. తండ్రికి కూతురు రాసిన లేఖ లీక్ వైనం రాజకీయంగా మరింత హాట్ టాపిక్ గా మారింది. కవిత తర్వాతి అడుగు ఏమిటి? అన్న దానిపై ఇప్పటికే కొంత స్పష్టత వచ్చిందని చెప్పాలి.తాజాగా ఆమె రాజకీయ పార్టీ పెట్టనున్నారన్న విషయంపై క్లారిటీ వచ్చినట్లు చెబుతున్నారు. కవితకు అత్యంత సన్నిహిత వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. కొత్త పార్టీ పెట్టే దిశగా కవిత అడుగులు వేస్తున్నట్లుగా సంకేతాల్ని ఇస్తున్నారు.తాజాగా అందుతున్న సమచారం ప్రకారం కవిత పెట్టే పార్టీ పేరు విషయంపై తర్జనభర్జనలు పడి చివరకు రెండు పేర్లు సిద్ధం చేశారని చెబుతున్నారు. ఆమె మొదటి ప్రాధాన్యత తెలంగాణ జాగృతి పార్టీగా చెబుతున్నారు. ఒకవేళ అలా కాదనుకుంటే బీఆర్ఎస్ పార్టీ పాత పేరు టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పేరుకు దగ్గరగా ఉండే పేరును పెట్టే వీలుందని చెబుతున్నారు.'తెలంగాణ రాష్ట్ర సమితి' పేరులో బహుజన కానీ బలహీన వర్గాలు.. అణగారిన వర్గాలను ప్రముఖంగా ప్రస్తావించేలా పార్టీ పేరు ఉంటుందని చెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కవిత కొత్త పార్టీ పెట్టేందుకు ఉన్న అవకాశాలు 80 శాతానికి పైనే ఉంటాయని చెబుతున్నారు. నిజానికి ఆ దిశగా అడుగులు వేసే ఆలోచనే లేకపోతే.. లేఖ వరకు విషయం వెళ్లదని చెబుతున్నారు. అధినేతకు కవిత లేఖ రాయటంతో విషయం పూర్తి కాదని.. కొత్త పార్టీ దిశగా ఆమె అడుగులు పడతాయన్న కచ్చితమైన అంచనాతోనే ఆమె లేఖ లీక్ అయ్యిందన్న వాదన వినిపిస్తోంది. ఏమైనా రానున్న కొద్ది వారాల్లో ఆమె తన కీలక నిర్ణయాన్ని ప్రకటించటం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# బెంగళూరులో తొలి కోవిడ్ మరణం.. కర్ణాటకలో పెరుగుతున్న యాక్టివ్ కేసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటకలో కోవిడ్–19 కేసులు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో బెంగళూరులో తొలి కోవిడ్–19 మరణం నమోదైంది. రాష్ట్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం.. శనివారం ఈ మరణం సంభవించింది. ప్రస్తుతం కర్ణాటకలో మొత్తం 38 కోవిడ్ యాక్టివ్ కేసులు ఉండగా, అందులో 32 కేసులు బెంగళూరు నుంచే నమోదయ్యాయి. ఈ పరిణామం ప్రజల్లో కొద్దిగా ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, ఆరోగ్య శాఖా మంత్రి దినేష్ గుండు రావు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఆరోగ్య శాఖ నివేదిక ప్రకారం.. గత 24 గంటల్లో 108 మందికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఒక వ్యక్తి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 38 యాక్టివ్ కేసులు ఉన్నాయి. మొత్తం 38 యాక్టివ్ కేసులలో 32 కేసులు బెంగళూరు నుంచే ఉన్నాయి. గత 24 గంటల్లో నగరంలో 92 మందికి పరీక్షలు చేయగా, ఇద్దరికి పాజిటివ్‌గా తేలింది. బళ్లారి, బెంగళూరు రూరల్, మంగళూరు, విజయనగర జిల్లాల్లో ఒక్కొక్క యాక్టివ్ కేసు ఉండగా, మైసూర్ జిల్లాలో రెండు యాక్టివ్ కేసులు నమోదయ్యాయి.ఆరోగ్య శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. మరణించిన వ్యక్తి 85 ఏళ్ల వృద్ధుడు. ముంబై నుంచి తిరిగి వచ్చిన ఒక మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఆమెను హోమ్ ఐసోలేషన్‌లో ఉంచారు. బెళగావిలో గత నెల పుణెకు వెళ్లి వచ్చిన ఒక గర్భిణికి కూడా పాజిటివ్‌గా తేలింది. కోవిడ్ సోకిన వారికి ప్రత్యేక చికిత్స అందించేందుకు ధార్వాడ్‌తో సహా అనేక జిల్లా ఆసుపత్రులలో 10 పడకల ఐసీయూ వార్డులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సాంకేతిక సలహా కమిటీ (Technical Advisory Committee - TAC) సూచనల మేరకు ఆదివారం నుంచి కర్ణాటకలోని ఎనిమిది వైద్య కళాశాలల్లో కోవిడ్ పరీక్షలను ప్రారంభించాలని ఆరోగ్య శాఖ నిర్ణయించినట్లు సమాచారం. ఇది కేసుల గుర్తింపును వేగవంతం చేయడంలో సహాయపడుతుంది.

కర్ణాటకలో కోవిడ్–19 కేసుల పెరుగుదలపై ఆరోగ్య శాఖా మంత్రి దినేష్ గుండు రావు స్పందించారు. రాష్ట్రంలో , బెంగళూరులో కేసులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. శనివారం బెంగళూరులో మీడియాతో మాట్లాడుతూ.. "భయపడాల్సిన అవసరం లేదు. ఇది చాలా సాధారణ పరిస్థితి. గత 15 రోజులుగా కోవిడ్–19 కేసుల సంఖ్యలో స్వల్ప పెరుగుదల ఉంది" అని తెలిపారు.

పరిస్థితిని చర్చించడానికి రాష్ట్ర సాంకేతిక సలహా కమిటీ ఇటీవల సమావేశమైందని ఆయన తెలిపారు. తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు, ముఖ్యంగా ఆసుపత్రులలో ఉన్నవారు కోవిడ్–19 పరీక్ష చేయించుకోవాలని కోరారు. సాధారణ జీవితం భయం లేకుండా కొనసాగించవచ్చని మంత్రి దినేష్ గుండు రావు పునరుద్ఘాటించారు. తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్ కేసులకు మాత్రమే కోవిడ్ పరీక్షలు తప్పనిసరి అని మంత్రి చెప్పారు.

# టీమిండియా కెప్టెన్ గా ఎంపికయ్యాక గిల్ తొలి పలుకులు

**భారత టెస్ట్ జట్టు కెప్టెన్‌గా యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ నియామకం**

**రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్ అవ్వడంతో గిల్‌కు ఈ అవకాశం**

**దేశానికి టెస్టుల్లో నాయకత్వం వహించడం గర్వకారణమన్న గిల్**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ టెస్టు జట్టుకు యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ కొత్త కెప్టెన్‌గా ఎంపికవడం తెలిసిందే. సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడంతో, అతడి స్థానంలో గిల్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించారు. రాబోయే ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును గిల్ నడిపించనుండగా, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారని సెలెక్టర్లు శనివారం ప్రకటించారు.

ఈ నియామకంపై శుభ్‌మన్ గిల్ తొలిసారిగా స్పందిస్తూ, టెస్టుల్లో భారత జట్టుకు నాయకత్వం వహించే అవకాశం దక్కడం గొప్ప గౌరవమని, అదే సమయంలో ఇదొక పెద్ద బాధ్యత అని అన్నాడు. "చిన్నప్పటి నుంచి క్రికెట్ ఆడటం మొదలుపెట్టిన ఎవరైనా దేశం కోసం ఆడాలని కలలు కంటారు. కేవలం ఆడటమే కాదు, సుదీర్ఘ కాలం పాటు టెస్టు క్రికెట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటారు. ఈ అవకాశం రావడం నిజంగా గర్వకారణం, ఇది చాలా పెద్ద బాధ్యత కూడా" అని బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ చిన్న వీడియోలో గిల్ తన సంతోషాన్ని పంచుకున్నాడు.

సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, గిల్ ప్రగతి, అతనిలోని నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. "గత ఏడాది కాలంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాం. శుభ్‌మన్‌ను పలుమార్లు గమనించాం. డ్రెస్సింగ్ రూమ్ నుంచి కూడా అభిప్రాయాలు సేకరించాం. అతను చాలా యువకుడు, అతనిలో మంచి అభివృద్ధి కనిపించింది. అతనే సరైన వ్యక్తి అని ఆశిస్తున్నాం. అతను అద్భుతమైన ఆటగాడు, అతనికి మా శుభాకాంక్షలు. కెప్టెన్లను ఒకటి రెండు పర్యటనల కోసం ఎంపిక చేయం. గత రెండు సంవత్సరాలుగా అతనిలో పురోగతి చూశాం" అని అగార్కర్ వివరించారు. శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు భారత టెస్టు జట్టులో ఓపెనర్‌గా, మూడో స్థానంలోనూ బ్యాటింగ్ చేశాడు. 32 టెస్టు మ్యాచ్‌లలో 35.1 సగటుతో 1893 పరుగులు సాధించాడు. ఇందులో ఐదు సెంచరీలు, ఏడు అర్ధసెంచరీలు ఉన్నాయి. గతంలో గిల్ జింబాబ్వేలో జరిగిన టీ20ఐ సిరీస్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించి 4-1 తేడాతో సిరీస్ విజయాన్ని అందించాడు. అలాగే, పరిమిత ఓవర్ల క్రికెట్‌లో వైస్ కెప్టెన్‌గా కూడా వ్యవహరించిన అనుభవం ఉంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న గిల్, తన ప్రశాంతత, వ్యూహాత్మక నైపుణ్యాలతో సహచరులు, కోచింగ్ సిబ్బంది నుంచి ప్రశంసలు అందుకుంటున్నాడు.

# లక్నోతో మ్యాచ్‌కు రెడీ..ఆర్సీబీ జట్టులో చేరిన స్టార్ పేసర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్ కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు పండగ లాంటి వార్త అందింది. ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ ఆదివారం (మే 25) బెంగళూరు జట్టులో చేరాడు. మంగళవారం (మే 27) లక్నో సూపర్ జెయింట్స్ తో ఆర్సీబీ తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు చేరిన ఆర్సీబీ టాప్-2 లో నిలవాలంటే ఈ మ్యాచ్ లో విజయం తప్పనిసరి. ఈ కీలక మ్యాచ్ కు హాజిల్‌వుడ్ బరిలోకి దిగనున్నాడు. ఈ ఆసీస్ పేసర్ లేకపోవడం బెంగళూరు జట్టుకు ప్రతికూలంగా మారింది. శుక్రవారం (మే 23) సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో ఓడిపోయింది. హాజిల్‌వుడ్ స్థానంలో వచ్చిన సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగీ ఎంగిడి ఈ మ్యాచ్ లో నాలుగు ఓవర్లలోనే 51 పరుగులు సమర్పించుకున్నాడు. ఇండియా-పాకిస్థాన్ ఉద్రిక్తల పరిస్థితుల నేపథ్యంలో స్వదేశానికి వెళ్లిపోయిన హాజిల్‌వుడ్ ఇక రావడం కష్టమే అనుకున్నారు. అయితే ఆర్సీబీ జట్టు కోసం తన మనసు మార్చుకున్నాడు. ఆస్ట్రేలియాలో ఉన్న జోష్.. ప్లే ఆఫ్స్ కు అందుబాటులో ఉండనున్నాడు. అనుకున్నట్టుగానే మే 25న జట్టులో చేరాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ తరపున బెస్ట్ బౌలర్ గా నిలిచిన ఈ ఆసీస్ పేసర్.. భుజం గాయం కారణంగా చివరి రెండు మ్యాచ్ లు ఆడలేదు. ఆ తర్వాత బ్రిస్బేన్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శిక్షణ పొంది పూర్తి ఫిట్ నెస్ సాధించి ప్రాక్టీస్ ప్రారంభించాడు. గత సంవత్సరం మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జోష్ హాజిల్‌వుడ్ ను రూ.12.5 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో 18 వికెట్లు పడగొట్టి తనపై ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ తరపున అత్యధిక వికెట్ల వీరుడిగా కొనసాగుతున్నాడు. ఈ సీజన్ లో ఆర్సీబీ ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించగా.. టాప్ 2 పై దృష్టి పెట్టింది. ప్రస్తుతం పటీదార్ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 13 మ్యాచ్ ల్లో 17 పాయింట్లతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఆర్సీబీ మరో రెండు మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించిన పటీదార్ సేన మిగిలిన మ్యాచ్ గెలిస్తే టాప్ 2 లో ఉండే అవకాశం ఉంది. అప్పుడు ఫైనల్ చేరడానికి రెండు అవకాశాలు ఉంటాయి. మంగళవారం (మే 27) లక్నో సూపర్ జయింట్స్?తో ఆర్సీబీ తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

# మోత మోగించిన మాత్రే.. ఒకే ఓవర్లో 28 పరుగులతో రెచ్చిపోయిన 17 ఏళ్ళ కుర్రాడు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం (మే 25) గుజరాత్ టైటాన్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ ఓపెనర్ ఆయుష్ మాత్రే చెలరేగి ఆడాడు. నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో ఒకే ఓవర్లో 28 పరుగులు రాబట్టి సంచలనంగా మారాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేస్తున్న చెన్నై ఇన్నింగ్స్ రెండో ఓవర్లో ఈ సంఘటన చోటు చేసుకుంది. అర్షద్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ ఓవర్లో తొలి బంతికి రెండు పరుగులు వచ్చాయి. ఆ తర్వాత వరుసగా రెండు సిక్సర్లు బాదిన ఈ 17 ఏళ్ళ కుర్రాడు.. నాలుగు ఐదు బంతులకు ఫోర్ కొట్టాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి ఓవరాల్ గా ఒక్కడే

ఈ ఓవర్లో 28 పరుగులు విధ్వంసం సృష్టించాడు. మాత్రే ధాటికి తొలి రెండు ఓవర్లలో చెన్నై 34 పరుగులు చేసింది. వేగంగా ఆడే ప్రయత్నంలో నాలుగో ఓవర్లో ప్రసిద్ కృష్ణ బౌలింగ్ లో ఔటయ్యాడు. ఉన్నంత సేపు వేగంగా ఆడిన మాత్రే 17 బంతుల్లో 34 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. మాత్రే ధాటికి అర్షద్ ఖాన్ ఒక్క ఓవర్ కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే మొదట బ్యాటింగ్ చేస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం 10 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. దూబే (7), కాన్వే (27) క్రీజ్ లో ఉన్నారు. ఆయుష్ మాత్రే (34), ఉర్విల్ పటేల్ (37) వేగంగా మెరుపులు మెరిపించారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ కృష్ణ, సాయి కిషోర్ కు తలో వికెట్ దక్కింది.

**అదితి సంధ్యా శర్మ తాజా సమ్మర్ ఎడిట్ లుక్‌ను షేర్ చేసింది**



# 'మజ్ను' బ్యూటీ పనైపోయినట్లేనా..?



అటు టాలెంట్ ఇటు గ్లామర్ రెండూ ఉన్న సినిమాల్లేక కొందరు తారలు సోషల్ మీడియాకే పరిమితం అవుతున్నారు. ఈ జాబితాలో అను ఇమ్మాన్యుయేల్ ఒకటి. ఈ సుందరి వెండితెరపై కనిపించి రెండేళ్లు అయిపోతుంది. అమెరికాలో పుట్టి పెరిగిన అను.. స్టార్ హీరోయిన్ అవ్వాలనే ఆశతో సప్త సాగరాలు దాటి ఇండియాకు వచ్చింది. అను ఇమ్మాన్యుయేల్ తండ్రి థంకచన్ ఇమ్మాన్యుయేల్ గతంలో పలు మలయాళ చిత్రాలు నిర్మించారు. 2011లో తండ్రి ప్రొడ్యూస్ చేసిన %-%స్వప్న సంచారి%-% మూవీతోనే అనూ చైల్డ్ ఆర్టిస్ట్‌గా వెండితెరపై అడుగు పెట్టింది. ఆ తర్వాత ఐదేళ్లకు 'యక్షన్ హీరో బిజు'తో హీరోయిన్‌గా మారింది. 'మజ్ను' మూవీతో అను ఇమ్మాన్యుయేల్‌ని టాలీవుడ్ కు పరిచయం చేశాడు నాని. తొలి సినిమాతోనే అమ్మడి అందం, అభినయానికి మంచి మార్కులు పడ్డాయి. అవకాశాలు వెల్లువెత్తాయి. అలా తెలుగులో 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సిజన్', 'అజ్ఞాతవాసి', %-%నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా%-, -%శైలజారెడ్డి అల్లుడు%-% తదితర చిత్రాల్లో యాక్ట్ చేసింది. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్ వంటి టాప్ స్టార్స్ తో స్క్రీన్ షేర్ చేసుకుంది.

అటు మలయాళం, తమిళ భాషల్లోనూ అడపా తడపా సినిమాలు చేసింది. కానీ కెరీర్ మొత్తంలో విజయాల కన్నా పరాజయాలే ఎక్కువగా అను పాపను పలకరించాయి. ఎంత గ్లామర్ ఉన్నా సక్సెస్ కు ఆమడ దూరంలో ఉండటం అమ్మడి కెరీర్ ను గట్టిగా దెబ్బతీసింది. టాలీవుడ్ తో పాటు కోలీవుడ్, మాలీవుడ్ కూడా అను ఇమ్మాన్యుయేల్ ను పక్కన పెట్టేశాయి. చివరిగా 2023లో తమిళ చిత్రం %-%జపాన్%-%తో పలకరించింది.ఆ తర్వాత మరే సినిమాలో ఆమె కనిపించింది లేదు. కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అప్డేట్స్ లేవు. పోని ట్రెండ్ ను ఫాలో అవుతూ ఏమైనా వెబ్ సిరీస్‌లు చేస్తుందా అంటే.. అదీ లేదు. దీంతో నటిగా అను పనైపోయినట్లే అని సినీ ప్రియులు చర్చించుకుంటున్నారు. అయితే సోషల్ మీడియాలో మాత్రం అను సూపర్ యాక్టివ్ గా ఉంటోంది. ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫోటోలతో కుర్రకారు మతులు చెడగొడుతోంది. తరచూ వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్‌గా చిల్ అవుతోంది.

**జాన్వీ కపూర్ శైలి ఫ్యాషన్ సరిహద్దులను బద్దలు కొట్టడం కొనసాగుతుంది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com